
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
తిరుపతి
జిల్లా వార్తలు
సోమవారం 13 మే 2024




ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట : 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు : 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు : 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి : 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు : 99890 59755

తీర్పు నేడే

ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్

7గంటల నుంచి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం



ఓటు గంగమ్మ విశ్వరూపం

పాలకుడు ప్రజాకంటకుడుగా మారితే గంగమ్మ వెతికి వెతికి వేటాడి సంహరిస్తుందని తిరుపతి గంగజాతర ఐతిహ్యం చెబుతుంది. అధికారపు అహంకారంతో ప్రజను చెరబట్టే పాలెగాడి పీచ మణచడమే గంగమ్మ అవతారం ఉద్దేశ్యం. ఎన్నికల పేరుతో జాతరను వాయిదా వేయకుండా ఉండి వుంటే సరిగ్గా ఈరోజుతో మారువేషాలతో గంగమ్మ వేట ముగిసి ఉండేది. మంగళవారం అర్ధరాత్రి విశ్వరూపియై పాలెగాడి సంహారం జరుగుతుంది. విధ్వంసాలతో, అరాచకపు దాడులతో, కబ్జాలతో, బాదుడుతో సాగిన ఐదేళ్ల ప్రజాకంటక పాలనపై నేడు గంగమ్మ ఓట రుగా మారి తన ఆగ్రహ ప్రకటన చేయబోతోంది. అబద్ధాల వెనుక దాగిన పాలకుడిని బయ టకు ఈడ్చి ఓటు రూపంలో ఈవీఎంలో సంహారానికి సిద్ధమైంది. ఓటర్లలో సగానికి పైగా సంఖ్యగలిగిన మహిళలే నేడు పాల కుల భవితను నిర్ణయించబోతున్నారు. పాలెగాడా.. కాసుకో!

పోలింగ్‌కు సర్వం సిద్ధం



పోలింగ్ కేంద్రాలకు సామగ్రితో బయల్దేరిన సిబ్బంది

తిరుపతి(కలెక్టరేట్), మే 12: సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ ఏర్పాట్లను అధికార యంత్రాంగం పూర్తి చేసింది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి ఆదివారం మధ్యాహ్నమే పోలింగ్ సిబ్బంది ఈవీఎం యూనిట్లు, వీవీ ప్యాట్‌లు, ఇతర సామగ్రిని తీసుకుని ఎస్కార్ట్ మధ్య బస్సుల్లో ఆయా పోలింగ్‌కేంద్రాలకు సాయంత్రం చేరుకున్నారు. ఎన్నికల విధుల్లో 14,769మంది పీవో, ఏపీవో, ఇతర పోలింగ్ సిబ్బంది ఉన్నారు. వీరితోపాటు పోలింగ్ సరళిని పరిశీలించేందుకు మైక్రో అబ్జర్వర్లను నియమించారు. రాజకీయనేతల సమక్షంలోనే ఉదయం 5.30గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభమవుతుంది. తర్వాత ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుంది. ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే ప్రతి నియోజకవర్గానికి ముగ్గురు బెల్ ఇంజనీర్లను ఏర్పాటు చేశారు. అలాగే అదనపు ఈవీఎం లను కూడా సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్‌ఛైర్లు ఉండేలా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను నిషేధించారు. 200 మీటర్ల పరిధిలో ఎలాంటి వాహన రాకపోకలు లేకుండా నిషేధం విధిం చారు. ఎపిక్‌కార్డు లేనివారు ఎన్నికల కమిషన్ సూచించిన 12 గుర్తింపుకార్డుల్లో ఏదో ఒకటి తీసుకురావచ్చు.

1,401పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్

ఈ దఫా చంద్రగిరి, తిరుపతిలో వందశాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశారు. జిల్లాలో 2,140 పోలింగ్ కేంద్రాలుండగా అత్యంత సమస్యాత్మకమైన 1,401 చోట్ల వెబ్‌కాస్టింగ్ ఉంటుంది. వెబ్‌కాస్టింగ్ లేని 899 కేంద్రాల్లో వీడియో గ్రఫీ ఏర్పాటు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అలజడి జరిగినా తక్షణం స్పందించేలా కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటైంది.

మోడల్ పోలింగ్ కేంద్రాల అలంకరణ వివాదం

యువత, మహిళలను పోలింగ్ కేంద్రాలకు రప్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాలో కొన్ని చోట్ల మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేసింది. అయితే ఇక్కడ వైసీపీ రంగులతో కూడిన బెలూన్లు, చలువపందిళ్లు ఏర్పాటు చేయడంతో టీడీపీ, జనసేన నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అలంకరణ తీవ్ర వివాదాస్పదమైంది.



నేడు స్థానిక సెలవు

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వ్యాప్తంగా స్థానిక సెలవు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అన్ని ప్రైవేటు, స్థానిక సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలు, పబ్లిక్, ప్రైవేటు విద్యాసంస్థలు, బ్యాంకులకు కూడా సెలవు ప్రకటించారు. జిల్లాలో ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.

బరిలో ఉన్న అభ్యర్థులిలా..

జిల్లాలో ఒక పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సోమవారం ఎన్నికలు జరగనున్నాయి. తిరుపతి పార్లమెంటు బరిలో 23 మంది అభ్యర్థులున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 133మంది పోటీ చేస్తున్నారు. అత్యధికంగా తిరుపతిలో 46మంది, అత్యల్పంగా సూళ్లూరుపేటలో 9మంది బరిలో ఉన్నారు. చంద్రగిరిలో 24మంది, శ్రీకాళహస్తి, సత్యవేడులో 15మంది చొప్పున, గూడూరులో 14మంది, వెంకటగిరిలో 10 పోటీ చేస్తున్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు18,12,980మంది ఉన్నారు. పురుషులు 8,83,330, మహిళలు 9,29,466, ఇతరులు 184మంది ఉన్నారు. 2,140పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఏనుగు దాడిలో ఒకరి దుర్మరణం

తవణంపల్లె, మే 12: ఒంటరి ఏనుగు దాడిలో ఒకరు చనిపోయారు.చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలంలోని వెంగంపల్లె ఎస్టీ కాలనీకి చెందిన చిన్నయ్య(50) ఆదివారం ఉదయం బహిర్భూమి నిమిత్తం గ్రామ సమీపంలోని మామిడి తోపులోకి వెళ్లాడు. అప్పటికే అక్కడున్న ఒంటరి ఏనుగు ఆయనను చెట్టుకేసి కొట్టి, కాలితో తొక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకునే లోపు ఏనుగు వెళ్లిపోయింది.

ఓటెయ్యడం మరువకండి

ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని కోరుతూ చిల్లకూరు మండలం ఏరూరు గ్రామానికి చెందిన సైకత శిల్పి మంచాల సనత్‌కుమార్ ఆదివారం సముద్రతీరంలో ఈ సైకత శిల్పాన్ని రూపొందించారు. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలనేదే ఈ శిల్పం వుద్దేశమన్నారు.

- చిల్లకూరు





మాకొద్దీ నాసిరకం చీరలు

రేణిగుంట మండలం విప్పమాను పట్టెడ ఎస్టీ కాలనీలో ఆదివారం రాత్రి గ్రూపు లీడరు ఇంటివద్ద వైసీపీ నాయకులు చీరలు అందరికీ పంచమని ఇచ్చారు.ఆమె ఇండ్ల వద్ద కెళ్లి పంచగా వాటిని నాసిరకమంటూ రోడ్లో పడేసి మహిళలు నిరసన తెలిపారు.పైగా పట్టణంలో ఓటర్లకు రూ.మూడువేలిచ్చి మాకు 1500 మాత్రమే ఇస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

- రేణిగుంట

దొంగ ఓట్లు వేయాలని ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు:ఎస్పీ



పోలీసు సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

తిరుపతి(నేరవిభాగం), మే 12: దొంగ ఓట్లు వేయాలని ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ హెచ్చరించారు. తిరుపతిలో ఆదివారం ఆయన సిబ్బందికి పలు సూచనలిచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. ఎక్కడికక్కడ కేంద్ర సాయుధ బలగాలు ఉంటాయని, ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటివరకు దాదాపు 4,500 మంది పోలీసు సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు, రిటైర్డు పోలీసులు, మాజీ ఆర్మీ సిబ్బంది, తమిళనాడు పోలీసులు, ట్రైనీ ఐపీఎస్‌లు తదితరులు భారీ ఎత్తున ఎన్నికల విధుల్లో ఉన్నారన్నారు. క్రిటికల్ పోలింగ్ బూత్‌ల వద్ద అదనపు బలగాలను నియమించామని తెలిపారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన 400 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో ఉంటారన్నారు. 46 క్విక్ రియాక్షన్ టీమ్‌ల్లో 184 మంది, 286 రూట్ మొబైల్ పార్టీలతో 858 మంది సిబ్బంది, ప్రతి స్టేషన్‌కు అదనపు క్యూఆర్‌టీ టీమ్‌లు, ప్రతి సర్కిల్‌కు 11 క్యూఆర్‌టీ టీమ్‌లు ఉన్నాయని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్, 30 పోలీసు యాక్టు అమల్లో ఉందన్నారు. ఎవరైనా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ రోజు జిల్లాలో ఎవైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే డయల్ 100కి కానీ జిల్లా పోలీసు వాట్సాప్ నెంబరు 80999 99977కు సమాచారం చేరవేయాలని కోరారు. ఓటర్లు వెబ్ నిఘాలో ఉన్నామనే విషయాన్ని మరచిపోకూడదన్నారు.

భూమన వ్యాఖ్యలపై ఆగ్రహం


గళమెత్తిన జర్నలిస్టులు, ప్రజా సంఘాలు

తిరుపతి, మే 12 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఎన్నికల ప్రచార ముగింపు సభలో జర్నలిస్టులపై టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చేసిన దూషణలు, నిరాధార ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి.విచక్షణ కోల్పోయి మాట్లాడిన ఆయన వ్యవహార శైలిపై జర్నలిస్టు, ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల అంతు చూస్తామని బెదిరించిన కరుణాకర రెడ్డి నుంచి ప్రాణహాని ఉందని ఆదివారం జర్నలిస్టు సంఘాల నేతలు కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్‌లకు ఫిర్యాదు చేశారు.అంతకు ముందు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఉద్దేశపూర్వకంగా ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ ఎడిటర్ ఆర్ఎం ఉమామహేశ్వరరావు, స్టాఫ్ రిపోర్టర్ నరేంద్రలపై భూమన వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని పలువురు జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రసాదరెడ్డి, తూపల్లె జనార్దన్, గిరిబాబు, మునిరాజు, లక్ష్మీపతి, మురళి, దినేష్‌కుమార్, శ్రీకాంత్, గిరిధర్, పరంధామ తదితరులు మాట్లాడుతూ జర్నలిస్టులపై కరుణాకరరెడ్డి వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. వామపక్ష ఉద్యమ నేపథ్యం వచ్చానంటూ తరచూ చెప్పుకునే భూమన ప్రజాస్వామిక సంప్రదాయాన్ని మరిచిపోయారని విమర్శించారు.భూమన వ్యాఖ్యలు జర్నలిస్టుల మీద కాకుండా పత్రికా స్వేచ్ఛపై దాడిగా భావించాలని,ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకోకుండా పటిష్ఠ ఉద్యమ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలన్నారు. జర్నలిస్టులకు భూమన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆవరణలో భూమన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అక్కడి నుంచి నేరుగా వెళ్లి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. భూమన కుటుంబం, అతని అనుచరుల నుండి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరారు. దీంతో జరిగిన ఘటనపై పూర్వాపరాలు పరిశీలించి కేసు నమోదు చేయాలని డీఎస్పీకి ఆయన ఆదేశాలిచ్చారు. సాయంత్రం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు స్వేచ్ఛాయుత వాతావరణంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జరిగిన సంఘటనపై ఎస్పీతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు.ఉన్నమాటంటే ఉలుకెక్కువ అన్న చందాన తనకు వ్యతిరేకంగా వార్తలు రాసినందుకు వృత్తి నిబద్ధత కలిగిన జర్నలిస్టులను దూషించడం భూమన అసహనాన్ని బయటపెడుతోందని పౌరహక్కుల సంఘం ఉపాధ్యక్షుడు క్రాంతి చైతన్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన స్థాయిని మరిచి ఆంధ్రజ్యోతి పాత్రికేయులను వ్యక్తిగతంగా బెదిరించడం తగదని సీపీఐ నేతలు పి.మురళి,వి.నాగరాజు అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులపై కరుణాకర రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు హెచ్చరించారు. ఓడిపోతామన్న ఆందోళనతో జర్నలిస్టుల అంతుచూస్తామని హెచ్చరించడం ఆయన పతనానికి పరాకాష్ట అని టీడీపీ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ మండిపడ్డారు. ఉన్నత విలువలు కలిగిన జర్నలిస్టులు ఉమామహేశ్వర రావు, నరేంద్రలపై విమర్శలు చేయడం సిగ్గుచేటని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు మండిపడ్డారు.ఇటువంటి అసత్య ప్రచారాలు పత్రికాస్వేచ్ఛకు భంగకరమని మాజీ మంత్రి పరసా రత్నం అభిప్రాయపడ్డారు.




కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేస్తున్న జర్నలిస్టులు

చంద్రగిరి (అసెంబ్లీ)

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్
		
పులివర్తి నాని	చెవిరెడ్డి మోహిత్ రెడ్డి	కె.శ్రీనివాసులు

స్వతంత్రులు: 13 మొత్తం: 24

చిత్తూరు (ఎంపీ)

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్
		
దగ్గుమళ్ల ప్రసాదరావు	ఎన్. రెడ్డెప్ప	ఎం. జగపతి

స్వతంత్రులు: 13 మొత్తం: 19

కోదండరామాలయంలో ఘనంగా పుష్పయాగం



తిరుపతి (కల్చరల్), మే 12: నగరంలోని కోదండరామాలయంలో ఆదివారం పుష్పయాగం ఘనంగా జరిగింది. ఉదయం 9 గంటలకు ఆచార్య రుత్విక్ వరణం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి 11 వరకు సీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామికి స్నపన తిరుమంజనం జరిగింది. సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య ఆలయంలోని ఊంజల మండపంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య పుష్పయాగం జరిగింది. ఇందులో 11 రకాల పుష్పాలు, 6 రకాల ఆకులు, మొత్తం 3 టన్నుల పూలతో స్వామి వారిని అభిషేకించారు. ఈ పూలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడుకు చెందిన దాతలు అందజేశారు. చివరగా రాత్రి 7 గంటలకు సీతారాములు ఆలయమాడవీధుల్లో విహరించి భక్తులకు కనువిందుచేశారు.

మోక్షమార్గం తెలిపిన రామానుజులు



రామానుజాచార్యుల గురించి వివరిస్తున్న రాజగోపాలన్

తిరుపతి(కల్చరల్), మే 12: అష్టాక్షరీ మంత్రంతో సామాన్యులకు కూడా మోక్షమార్గాన్ని ఉపదేశించిన గొప్ప తాత్త్వికవేత్త రామానుజులు అని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కె.రాజగోపాలన్ అన్నారు. టీటీడీ, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో భగవద్ రామానుజాచార్య అవతార మహోత్సవాల్లో చివరి రోజు, ఆదివారం సాయంత్రం 6 గంటలకు అన్నమాచార్య కళామందిరంలో జరిగిన సభలో రామానుజాచార్యులు - తిరుమల కైంకర్యాలు అనే అంశంపై కె.రాజగోపాలన్ ప్రసంగించారు. రామానుజులు సాక్షాత్తు ఆదిశేషుడి అవతారంగా పేర్కొన్నారు. తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయం, తిరుమలలో శ్రీవారి ఆలయంలో రామానుజులు ఏర్పాటు చేసిన నిత్యకైంకర్య వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు రాజ్యలక్ష్మీ బృందం నిర్వహించిన గాన కచేరి ఆహూతులను అలరించింది. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు అధికారి కోకిల, డీపీపీ కోఆర్డినేటర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజస్వామి ఆలయంలో భాష్యకార్ల ఉత్సవం



తిరుపతి (కల్చరల్), మే 12: నగరంలోని గోవిందరాజ స్వామి ఆలయంలో ఆదివారం భాష్యకార్ల ఉత్సవం (రామానుజాచార్యులు) ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 8 వరకు భాష్యకార్లవారిని ఆలయంలోని చిన్నమాడ వీధుల్లో ఊరేగించారు. తిరిగి సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 7 వరకు పెద్దమాడవీధుల్లో ఊరేగింపు జరిగింది. అనంతరం ఆలయంలో తిరుమంజనం, సాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో మునికృష్ణారెడ్డి, ఇతర అధికారులు, వేదపండితులు పాల్గొన్నారు.

చంద్రగిరి

బాధ్యత ఓటరుదే!

● పైచేయి ప్రలోభాలదా.... విచక్షణదా?



తిరుపతి, మే 12 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్‌కు సమయం ఆసన్నమైంది. ఐదేళ్ళ కోమారు పాలకుల రాతలు మార్చే అపూర్వ ఆయుధం ఓటరు చేతికొచ్చింది. దాన్ని వినియోగించుకునే క్రమంలో పైచేయి ప్రలోభాలదా... విచక్షణదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారుతోంది. గత ఎన్నికల్లో భావోద్వేగాలతో ఓటర్లు ప్రభావితమైన పర్యవసానం జిల్లావ్యాప్తంగా ఇసుక, గ్రావెల్, మట్టి, ఎర్ర చందనం వంటి రూ. వేల కోట్ల విలువైన ప్రకృతి వనరుల దోపిడీ జరిగింది. ప్రజావసరాలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూములు, ఆలయాల నిర్వహణకు ఆసరా కావాల్సిన మఠం భూములూ దురాక్రమణకు గురయ్యాయి. 36 వేల ఓటరు కార్డులను అక్రమంగా డౌన్‌లోడ్ చేయడం ద్వారా తయారైన నకిలీ ఓటరు కార్డులతో తిరుపతి పరువు ప్రతిష్టలు దేశవ్యాప్తంగా పలుచనయ్యాయి. ప్రశ్నించిన వారిని దాడులు, దౌర్జన్యాలతో గొంతునొక్కే సంస్కృతి సరికొత్తగా ఊపిరి పోసుకుంది. ఈ అస్తవ్యస్త పరిస్థితులను సరిదిద్ది బాధ్యతగా పనిచేసే ప్రతినిధిని ఎంచుకోవాల్సిన బాధ్యత ఓటరుపై పడింది.

నివురుగప్పిన నిప్పులా తిరుపతి, చంద్రగిరి

జిల్లాలో ప్రత్యేకించి తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా వుంది. గతానుభవాల దృష్ట్యా ఈ రెండు చోట్లా అధికార పార్టీ నేతలు కండ బలాన్ని, దౌర్జన్యకర సంస్కృతిని ప్రదర్శించి పైచేయి సాధించే అవకాశముందన్న ప్రచారం వుంది.ప్రతిపక్షాలు చేసిన అసంఖ్యాక ఫిర్యాదులతో స్పందించిన ఎన్నికల కమిషన్ ఈ రెండు నియోజకవర్గాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్‌కు, కేంద్ర సాయుధ బలగాల మొహరింపునకు నిర్ణయం తీసుకుంది. వంద శాతం వెబ్ కాస్టింగ్ వల్ల పోలింగ్ కేంద్రాల్లోపల అక్రమాలు కొంత మేరకు తగ్గడానికి అవకాశముంది. అయితే వెలుపల దౌర్జన్యాలను అడ్డుకోగలిగిన స్థాయిలో సాయుధ బలగాల కేటాయింపు జరగలేదు. ఘటన జరిగాక సమాచారమందుకుని అక్కడికి చేరుకునే అవకాశమే తప్ప అన్ని కేంద్రాల వద్దా తగినంత సంఖ్యలో సాయుధ బలగాలు బందోబస్తు నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదు. తిరుపతిలో అధికార పార్టీ నేతలు పోలింగ్ దగ్గరపడేకొద్దీ అభద్రతకు లోనవుతున్నట్టు వారి వ్యవహార శైలి చెప్పకనే చెబుతోంది. అసాంఘిక శక్తులు అందుబాటులో వుండడంతో పోలింగ్ రోజున వారు ఘర్షణలకు పాల్పడి పోలింగ్ శాతాన్ని తగ్గించేందుకు ప్రయత్నించే అవకాశముంది. ఇక చంద్రగిరి విషయానికొస్తే ఇరు పార్టీలూ ఢీ అంటే ఢీ అనేలా సర్వ శక్తుల్నీ మొహరించాయి. ఎక్కడ ఏ చిన్న అవకాశం దొరికినా ఇరువర్గాల నడుమా ఘర్షణలు తలెత్తే ప్రమాదం కనిపిస్తోంది. ఎక్కడో ఒక్కచోట చిన్నపాటి వాగ్వాదాలు కూడా నియోజకవర్గవ్యాప్తంగా ఉద్రిక్తతలను సృష్టించే అవకాశాలున్నాయి.

భయపెడుతున్న గతానుభవాలు

గడచిన ఐదేళ్లలో జిల్లా అనేక ఒడిదుడుకుల్ని చవిచూసింది. ముఖ్యంగా ప్రజాస్వామ్యానికి అనేక సందర్భాల్లో ప్రమాదం తలెత్తింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలకు అంతే లేకుండా పోయింది. ప్రతిపక్ష పార్టీలు, స్వతంత్రులు స్వేచ్ఛగా నామినేషన్ వేసే పరిస్థితి కూడా లేకపోయింది. దౌర్జన్యంగా అడ్డుకుని నామినేషన్ పత్రాలు లాక్కోవడం, చించేయడం వంటి ఘటనలు జరిగాయి. వాటిని అధిగమించి నామినేషన్ వేసిన వారిని బెదిరించి, ప్రలోభపెట్టి విత్ డ్రా చేయించిన ఉదంతాలూ అనేకం. అభ్యర్థుల పేరిట ఫోర్జరీ సంతకాలతో నామినేషన్లు ఉపసంహరణ చేయించిన వైనాలు వున్నాయి. అప్పట్లోనే ఈ వైఫల్యాలకు కలెక్టర్ భరత్ నారాయణ గుప్తా, తిరుపతి అర్బన్ ఎస్పీ ఆవుల రమేష్‌రెడ్డి, పలమనేరు డీఎస్పీ, పుంగనూరు, శ్రీకాళహస్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్లపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ బదిలీ వేటు వేశారు. ఇక తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల నాటి ఘటనలు తెలిసిందే. 36 వేల ఎపిక్ కార్డులు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ నుంచీ అక్రమంగా డౌన్‌లోడ్ చేసి వాటికి నకిలీ కార్డులు తయారు చేయడాన్ని ఏకంగా ఈసీయే నిర్ధారించింది. క్రిమినల్ కేసులు నమోదు చేయించింది. డిప్యూటీ తహసిల్దారు నుంచీ ఐఏఎస్ అధికారి దాకా పలువురిపై సస్పెన్షన్ వేటు వేసింది. నాటి దొంగ ఓటర్ల వ్యవహారంలో నమోదైన కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురు పోలీసు అధికారులు సైతం సస్పెండ్ అయ్యారు.

అధికార యంత్రాంగానికీ కత్తిమీద సాము

గత ఐదేళ్ళలో స్థానిక సంస్థల ఎన్నికలు, తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల నాటి చేదు అనుభవాలతో పాటు తాజా సార్వత్రిక ఎన్నికల్లోనూ పలు పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాతంగా పనిచేయడం లేదన్న ఉద్దేశంతో జిల్లాకు వచ్చిన నెల రోజులకే కలెక్టర్ లక్ష్మీశాను ఈసీ బదిలీ చేసింది. వీటన్నింటి నేపథ్యంలో ఇపుడు ఎన్నికలు నిర్వహిస్తున్న జిల్లా అధికార యంత్రాంగానికి విధి నిర్వహణ కత్తిమీద సాములా మారుతోంది. ఏ చిన్న పొరపాటు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్న భయం అధికారులను వెంటాడుతోంది. దీంతో ఆచితూచి నిర్ణయాలు తీసుకుని అడుగు ముందుకు వేయాల్సి వస్తోంది. నోటిఫికేషన్ వెలువడ్డాక కూడా కొద్ది రోజులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరించినట్టు అనిపించినా ఈసీ తీసుకున్న పలు కఠిన నిర్ణయాలతో అధికారుల తీరు మారింది. తమ కెరీర్‌పై మచ్చ పడే అవకాశం ఎందుకివ్వాలన్న ఆలోచనో లేకుంటే అధికారం మారుతుందన్న అంచనాకు వచ్చారో తెలియదు కానీ జిల్లా యంత్రాంగం పెద్దగా విమర్శలకు, ఆరోపణలకు తావివ్వకుండా జాగ్రత్తపడుతోంది. అయితే యంత్రాంగం నిబద్ధతకు నేటి పోలింగ్ నిర్వహణే గీటురాయి కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతిపక్ష పార్టీలు, ప్రజానీకం సైతం వారి ప్రతి కదలికనూ వేయి కళ్ళతో పరిశీలిస్తోంది.

తిరుమలలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



ఎస్వీ హైస్కూల్ వద్ద చేపట్టిన ఏర్పాట్లు

తిరుమల, మే 12 (ఆంధ్రజ్యోతి): తిరుమలలోని ఎస్వీ హైస్కూల్‌లో అధికారులు ఐదు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. బాలాజీనగర్‌తో పాటు ఆర్బీ సెంటర్‌లో నివసించే స్థానిక వ్యాపారులతో పాటు సీ, డీ, న్యూ సీ టైప్ వంటి క్వార్టర్స్‌లో నివసించే ఉద్యోగులతో కలిపి మొత్తం 5,347మంది ఓటర్లు ఉన్నారు. 1వ బూత్‌లో 958, 2వ బూత్‌లో 1,284 మంది, 3వ బూత్‌లో 1,407 మంది, 4వ బూత్‌లో 902 మంది, ఐదో బూత్‌లో 796 మంది చొప్పున ఓట్లు వేసేందుకు అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేసింది. నిబంధనలను ఉల్లఘించకుండా భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు.

అన్ని డివిజన్ కేంద్రాల్లో విద్యుత్ కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు: ఎస్ఈ

తిరుపతి(ఆటోనగర్), మే 12: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సోమవారం జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అన్ని విద్యుత్ డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని ఎస్ఈ ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లాలో 14 నియోజకవర్గాల్లో వున్న విద్యుత్ డివిజన్ కేంద్రాల్లో వున్న కంట్రోల్ రూమ్‌ల సెల్ నెంబర్లు ఇలా వున్నాయి. తిరుపతి 94408 17413, చంద్రగిరి 94408 17414, 7382623214, శ్రీకాళహస్తి 94408 17414, 94408 17413, సత్యవేడు 94408 17421, నగరి 94408 17421, జీడి నెల్లూరు 94408 17421, 73827 74644, చిత్తూరు 73827 74644, పూతలపట్టు 94910 52934, పలమనేరు 80740 51992, పుంగనూరు 80740 51992, మదనపల్లి 95504 34691, తంబళ్లపల్లి 95504 34691, పీలేరు 73826 23214, కుప్పం రెస్కో 1800425505505 నెంబర్లతో పాటు తిరుపతి ఎస్ఈ కార్యాలయంలో కూడా మరోనెంబరు 94408 17412ను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే ఈ నెంబర్లకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేవిధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.

చికెన్, మందుకు భలే గిరాకీ..!

పాకాల, మే 12: ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఆదివారం చికెన్‌కు, మద్యం బాటిళ్లకు గిరాకీ పెరిగింది. ఎన్నికల తాయిలాలుగా నగదు పంపకాలతో చేతినిండా డబ్బుంది గానీ మద్యం షాపులు లేకపోవడంతో మందుబాబులు ఇబ్బందులు పడ్డారు. మూడు రెట్లు చెల్లించి పాండిచ్చేరి, కర్ణాటక మద్యాన్ని కొనుగోలు చేశారు. రాజకీయ పార్టీల నాయకులు ముందస్తుగా నిల్వ ఉంచుకున్న మద్యం బాటిళ్లతో పాటు కొన్ని గ్రామాలకు ఇంటింటికీ కేజీ చికెన్ అందజేసి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి పోటీ పడ్డారు. ఇప్పటికే నగదు, చీరలు, స్వీటు బాక్స్‌లు లాంటి తాయిలాలు పంచిపెట్టారు. ఇరు పార్టీల నుంచి తాయిలాలు అందుకున్న ఓటర్లు ఎవరికి ఓటేస్తారో అంతుబట్టడం లేదు.

నేడు జూపార్కుకు సెలవు

మంగళం, మే 12: సార్వత్రిక ఎన్నికల కారణంగా సోమవారం ఎస్వీ జూపార్కుకు సెలవు ప్రకటిస్తున్నట్లు జూక్యూరేటర్ సెల్వం తెలిపారు. సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకోనున్న కారణంగా జూకు సెలవు ఇచ్చినట్లు పేర్కొన్నారు. మంగళవారం తిరిగి జూ ప్రారంభం కానుందని, సందర్శకులు వచ్చి జంతువులను చూడవచ్చని ఆయన తెలిపారు.

బీసీలకిచ్చే గౌరవం ఇదేనా..?

ప్రథమ మహిళను గాజుబొమ్మను చేసి పక్కన పెట్టలేదా?

ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాక కూడా డిప్యూటీ మేయర్ పదవి ఎందుకు వదులుకోలేదు

జర్నలిస్టులపై కరుణ ఆరోపణలు ఆయన పతనానికి పరాకాష్ట - జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



'బీసీ కులానికి చెందిన నగర ప్రథమ మహిళ అయిన మేయర్ డాక్టర్ శిరీషను గాజు బొమ్మను చేసి పక్కన కూర్చోబెట్టింది తిరుపతి ప్రజలందరికీ తెలియంది కాదు. వైసీపీ తీరుపై యాదవ సామాజిక వర్గంతోపాటు మేయర్ అనుచరులు ఆవేదనతో రగిలిపోతున్నారు. మేయర్ అన్న మాటేగానీ ఏ చిన్న అవసరమొచ్చినా అధికారులను ఒకటికి రెండుసార్లు అడిగితే గానీ, స్పందించడం లేదన్న ఆవేదన కనిపిస్తోంది. నగర ప్రథమ పౌరురాలికి ఉండాల్సిన ప్రొటోకాల్ ఇవ్వకుండా, డిప్యూటీ మేయర్‌గా అభినయ్ రెడ్డి ఏకచత్రాధిపత్యం చెలాయించడం నిజం కాదా? ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాక కూడా డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేసి ఒక మైనారిటీ కార్పొరేటర్‌కు ఆ పదవిని ఇవ్వకుండా గన్‌మెన్లను పెట్టుకుని హల్‌చల్ చేయడం లేదా?' అంటూ జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

● ఆవులు విడిపించేందుకూ పనికిరాని పదవి

తిరుపతిలో బలిజల తర్వాత ప్రాధాన్యం కలిగిన యాదవ సామాజిక వర్గంలో ఇప్పటికీ ఆవులపై ఆధారపడి జీవనం సాగించేవారు ఉన్నారు. శిరీష మేయర్‌గా ఎన్నికైన తొలినాళ్లలో నగరంలో తిరుగుతున్న ఆవులను కార్పొరేషన్ సిబ్బంది టీటీడీ డెయిరీ ఫామ్‌లో బంధించారు. ఆవులు విడిపించాల్సిందిగా యాదవ సంఘ పెద్దలంతా కలిసి మేయర్ దగ్గరకు వెళ్లారు. ఆమె ఫోన్‌చేసి వాటిని విడిపించాలని అధికారులను కోరగా, టీటీడీ ఈవో అనుమతి కావాలని, అపరాధ రుసుం కట్టాలని ఇలా రకరకాలుగా సమాధానం చెప్పడంతో ఆమె తీవ్ర అసంతృప్తి చెందారు. చివరకు తనే ఫైను కట్టి.. ఆవులను విడిపించుకోవాల్సి వచ్చింది. ఈ పరిణామాలను గమనించిన యాదవ పెద్దలు తమ సామాజికవర్గ మహిళకు జరుగుతున్న అవమానాలపై నగరమంతా చెప్పుకుని ఆవేదన చెందలేదా?

● అజెండా అంశాలూ ఆమెకు చెప్పకుండా చేయలేదా?

మేయర్ అనుమతి లేనిదే కౌన్సిల్ ముందుకు రాకూడని అజెండా అంశాలు, ఆమెకు తెలియకుండానే ప్రస్తావనకు వచ్చింది నిజం కాదా? ఆమె సభాముఖంగా అసంతృప్తి చెందింది వాస్తవమే కదా! శెట్టిపల్లె విలీనం విషయం, ఆమె తండ్రి చెప్పేవరకు తనకు తెలియలేదని మేయర్ బాధపడటం మీ నియంతృత్వ పోకడలకు నిదర్శనం కాదా? వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేయర్ డాక్టర్ శిరీష పేరు గత ఏడాది తెరపైకి రావడం.. అధిష్టానం ఆమెవైపు మొగ్గుచూపుతోందని లీకులు రావడంతో అన్నివిధాలుగా ఆమెను అణిచివేయలేదా? క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులతో కలసి మేయర్ బయటకు వెళ్లాలన్నా.. డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి అనుమతులు తీసుకోవడం నిజంకాదా? వైసీపీ నేత విజయసాయి రెడ్డి నేతృత్వంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సాధారణ కార్యకర్తల్లా ఆమెను కింద కూర్చోబెట్టి డిప్యూటీ మేయర్‌ను వేదికపైకి పిలవడం, అదేవిధంగా తిరుచానూరు అమ్మవారి ఆలయానికి దర్శనానికి వెళితే ఆమె వాహనాన్ని ఎక్కడో దూరంగా రోడ్డుపైనే నిలిపివేయడం నిజం కాదా? అనవసరమైన మానసిక ఒత్తిడిని తానెందుకు తీసుకోవాలనుకున్నారో ఏమో ఆమె ఒక రోబోలా మారారు.

● బయటకొచ్చిన భూమన అసలు స్వరూపం

చంద్రబాబు, పవన్ కల్యాణ్ సభ తర్వాత భూమన అసలు స్వరూపం బయటకొచ్చింది. ఓటమి భయంతో ఫ్రస్టేషన్ పీక్‌కి వెళ్లిపోయింది. పెద్ద చేగువేరా అయినట్టు విప్లవ పలుకులు పలికే భూమన.. ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టులు ఉమామహేశ్వరరావు, నరేంద్రల గురించి బహిరంగ సభలో మాట్లాడే నీచస్థాయికి దిగజారిపోయాడు. భూమన కుటుంబం అవినీతి, అక్రమాలు వెలుగులోకి రావడంతో ఫ్రస్టేషన్లో సత్యదూర ఆరోపణలు చేయడం, టీటీడీ ఛైర్మన్ హోదాలో అంతుచూస్తా అని చెప్పడం పతనానికి పరాకాష్ట. ఈనాడు రామోజీరావుపై మాట్లాడినావు. ఆయన దగ్గర నువ్వు ఒకప్పుడు జీతానికి పనిచేశావని మరిచిపోయావా?

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

ఓటర్లతో వైసీపీ ప్రమాణాలు



ఆటో డ్రైవరు ప్రమాణం

తిరుపతి(నేరవిభాగం), మే 12: తిరుపతిలో వైసీపీ నాయకుడొకరు ఓటర్లకు నగదు పంచడంతో పాటు తమ పార్టీకే ఓటేస్తామంటూ వారి చేత ప్రమాణాలు చేయించారు.తిరుపతి టౌన్ బ్యాంకు ఛైర్మన్ కూడా అయిన కేతం జయచంద్రారెడ్డి ఆదివారం కొర్లగుంటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆటో డ్రైవర్లకు డబ్బు పంపిణీ చేసి స్వామివారి సాక్షిగా వైసీపీకే ఓటు వేస్తామని ప్రమాణం చేయించాడు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.తిరుపతి అసెంబ్లీ జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఈ విషయమై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో అదితిసింగ్ ఈ విషయమై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో కేతం జయచంద్రారెడ్డితో పాటు సోదిశెట్టి నరేష్, మరో ఇద్దరిపై తిరుపతి ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు.

సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

చంద్రగిరిలో పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తీసుకొస్తున్న సిబ్బంది, పాకాల ఎస్వీఎన్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు.. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో కేంద్ర బలగాలు, రాయలచెరువుపేట పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన క్యూలైన్

చంద్రగిరి, మే 12: మండలంలో సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ మారుతి తెలిపారు. మండలంలో 58 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. మొత్తం 48,464 మంది ఓటర్లు ఉండగా, అందులో మహిళలు 25,267, పురుషులు 23,195, ఇతరులు ఇద్దరు ఉన్నారని తెలిపారు. ఆదివారం సాయంత్రానికే ఈవీఎంలు, పోలింగ్ సామగ్రితో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుని అన్ని ఏర్పాట్లు చేశారని తహసీల్దార్ పేర్కొన్నారు.

పాకాల: మండలంలో 54 పోలింగ్ కేంద్రాల్లో 44,468 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 50 మంది కేంద్ర బలగాలు, 200 మంది సివిల్ పోలీసులు, ఐదు క్విక్ రియాక్షన్ బృందాలు బందోస్తును పర్యవేక్షనున్నారు. 26 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో అదనపు భద్రత ఏర్పాటు చేశారని తహశీల్దార్ వాణిశ్రీ, ఎంపీడీవో నాగేంద్రబాబు, సీఐ రాజగోపాల్ తెలిపారు.

రామచంద్రాపురం: మండలంలో 25,986మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 12,470మంది, మహిళలు 13,515మంది, ట్రాన్స్‌జెండర్ ఒకరు ఉన్నారు. గతంలో రీపోలింగ్ జరిగిన కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు చేపట్టారు.

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలో 25 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసి, ఐదు సెక్టార్లుగా విభజించారు. 21,188 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.



చిన్నగొట్టిగల్లులో సిద్ధంగా ఉన్న పోలింగ్ కేంద్రం

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండల పరిధిలో 29 పంచాయతీల్లోని 162 పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో సోమవారం ఎన్నికలు జరగనున్నాయి. మండలంలో వందసమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన అధికారులు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.

జర్నలిస్టుల అంతు చూస్తానన్న ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి


తిరుపతి(నేరవిభాగం/విశ్వవిద్యాలయాలు), మే 12: ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ ఎడిటర్ ఆర్ఎం ఉమామహేశ్వరరావు, స్టాఫ్ రిపోర్టర్ పి.నరేంద్ర అంతుచూస్తానంటూ తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర రెడ్డి బెదిరించడంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్‌కు పలువురు జర్నలిస్టు ప్రముఖులు ఫిర్యాదు చేశారు.ఆదివారం మధ్యాహ్నం ఎస్పీని కలిసిన వారు జీవకోనలో శనివారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచార సభలో భూమన వ్యక్తిగత విమర్శలతో పాటు బెదిరింపు ధోరణిలో మాట్లాడడంపై వివరించారు.దీనికి సంబంధించి పూర్తిస్థాయి వీడియో ఆధారాలు వున్నాయన్నారు.అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు.అంతకుముందు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు జర్నలిస్టులు పాల్గొని కరుణాకర రెడ్డి తీరును ఎండగట్టారు.ఈ ఘటనపై జర్నలిస్టులందరూ స్పందించాలని,లేకపోతే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ప్రసాదరెడ్డి, మాజీ అధ్యక్షుడు గిరిధర్,మాజీ కార్యదర్శులు తూపల్లె జనార్దన్,దినేష్‌కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ నేత మురళి,మునిరాజు, గిరిబాబు, కోలా లక్ష్మీపతి, శ్రీకాంత్, గిరిధర్, పరంధామ తదితరులు కరుణాకర రెడ్డి వ్యాఖ్యలు జర్నలిస్టుల భద్రతకే ప్రమాదకరమన్నారు.ఈ వ్యాఖ్యల ద్వారా ఆయన తనయుడు అభినయ్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తును నాశనం చేసినట్టు అయ్యిందన్నారు.అనంతరం ప్రెస్ క్లబ్ ఆవరణలో భూమన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.



ప్రెస్‌క్లబ్ ఆవరణలో భూమన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టుల నిరసన



తిరుపతి

తిరుపతి (అసెంబ్లీ)

జనసేన	వైసీపీ	సీపీఐ
		
ఆరణి శ్రీనివాసులు	భూమన అభినయ్‌రెడ్డి	పి.మురళి

స్వతంత్రులు: 30 మొత్తం : 46

తిరుపతి (ఎంపీ)

బీజేపీ	వైసీపీ	కాంగ్రెస్
		
వెలగపల్లి వరప్రసాదరావు	మద్దిల గురుమూర్తి	చింతా మోహన్

స్వతంత్రులు: 8 మొత్తం : 23

శ్రీవారి ఆలయంలో
భాష్యకారుల సాత్తుమొర



తిరుమల, మే 12 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం భాష్యకార్ల సాత్తుమొర ఘనంగా జరిగింది. రామానుచార్యులు జన్మించిన వైశాఖ మాస అరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఏటా భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. ఈసందర్భంగా ఉదయం భాష్యకార్ల వారిని ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగించారు. తర్వాత నడకదారిలోని భాష్యకార్ల సన్నిధిలో వైభవంగా అభిషేకం చేపట్టారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ తర్వాత శ్రీవారి ఉత్సవమూర్తులు, భాష్యకార్ల వారిని వేర్వేరుగా మాడవీధుల్లో ఊరేగించారు. రాత్రి భాష్యకార్ల సన్నిధిలో సాత్తుమొర నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఆభరణాలతో సల్లింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీయర్‌స్వాములు, అధికారులు పాల్గొన్నారు.

తిరుమలేశుడి సేవలో ప్రముఖులు


యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ - కస్తూరి - రఘు

తిరుమల, మే 12 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి సతీష్ వేమన, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, కర్ణాటక మంత్రి బైరాతి సురేష్, సినీ నటులు రఘు, కస్తూరి ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు.

సంకల్పం నెరవేరాలని కోరా: యార్లగడ్డ

విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కూడా ఆదివారం శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. తనను హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడిగా నియమించి ఐక్య రాజ్య సమితిలో హిందీని అధికార భాషగా గుర్తింపు తెచ్చే కార్యక్రమాన్ని తనకు అప్పగించారన్నారు. తాను ప్రస్తుతం వివిధ దేశాలు తిరుగుతున్నట్లు తెలిపారు. ఆయా దేశాల్లో ప్రభుత్వంపై ప్రభావం చూపే భారతీయ ప్రముఖులను కలిసి హిందీ భాషకు అనుకూలంగా ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నట్లు వివరించారు. తమ సంకల్పం నెరవేరాలని స్వామిని కోరుకున్నానని చెప్పారు.

శ్రీవారి పాదాల మార్గంలో బోల్తాపడిన టెంపో


నలుగురు భక్తులకు తీవ్రగాయాలు


ప్రమాదానికి గురైన వాహనం

తిరుమల, మే 12 (ఆంధ్రజ్యోతి): తిరుమలలోని ప్రముఖ సందర్శనీయ ప్రదేశమైన శ్రీవారి పాదాల మార్గంలో ఆదివారం ఓ టెంపో ట్రావెలర్ వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. భక్తుల వివరాల మేరకు.. కర్ణాటకలోని హుబ్లీకి చెందిన యమునప్ప ఆధ్వర్యంలో దాదాపు 20 మంది భక్తులు శ్రీవారి దర్శనార్థం ఆదివారం తిరుమలకు వచ్చారు. ఉదయం దర్శనం ముగించుకుని తిరుమలలో శ్రీవారి పాదాల సందర్శన నిమిత్తం టెంపోట్రావెలర్ వాహనాన్ని మాట్లాడుకుని వెళ్లారు. తిరిగి వచ్చే సమయంలో ఒక్కసారిగా వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మర్రెమ్మ, విజయలక్ష్మి, నీలమ్మ, సుధా తీవ్రంగా గాయపడ్డారు. మిగిలిన భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి తరలించి, చికిత్స అందించారు. వాహనం బ్రేక్ ఫెయిల్ కావడంతోనే ప్రమాదం జరిగినట్టు డ్రైవర్ చెప్తుంటే.. సరైన కండీషన్‌లో వాహనం లేకపోవడంతోనే ప్రమాదం జరిగిందని భక్తులు ఆరోపించారు. ఢిల్లీ రిజిస్ట్రేషన్‌తో ఉన్న వాహనాన్ని తిరుమలకు తిప్పుతూ భక్తుల ప్రాణాలతో చెలగాటమాడటం ఎంతవరకు సమంజసమంటూ ఆగ్రహించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోగస్ ఓట్లకు ప్రయత్నిస్తే
క్రిమినల్ కేసులు : ఆర్వో

తిరుపతి అర్బన్, మే 12: బోగస్ ఓట్లకు ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. పోలింగ్ కేంద్రాల్లో అవాంఛనీయ సంఘటనలకు కారకులపైన కఠిన చర్యలు ఉంటాయి' అని తిరుపతి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్వో) అదితి సింగ్ హెచ్చరించారు. ఆదివారం ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఉదయం 5.30గంటలకు మాక్ పోలింగ్ ఉంటుందని, అభ్యర్థులు, వారి ఏజెంట్లు హాజరుకాకపోయినా 15 నిమిషాలు వేచి వుండి మాక్‌పోల్ నిర్వహిస్తామన్నారు. సరిగ్గా ఏడుగంటలకు పోలింగ్ ప్రారంభిస్తామని, ఓటర్లు తగిన గుర్తింపు కార్డులతో రావాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు.



ఓటు వేయండిలా...

బీప్ శబ్దం వస్తేనే ఓటేసినట్టు సుమా..

గతంలో ఓటేసినా చాలామందికి ఈవీఎం అనగానే సందేహాలే. కొత్తవారికి మరీనూ. అందుకే ఓటు వేయకమునుపే వాటి గురించి ఒకసారి తెలుసుకుంటే మంచిది. సాధారణంగా పోలింగ్ బూత్‌లో ముగ్గురు అధికారులు వుంటారు.

1 బూత్‌లోకి ప్రవేశించాక ఓటరు తీసుకు వెళ్లే స్లిప్‌ను మొదటి అధికారి పరిశీలిస్తారు. ఏదో ఒక ఐడీ చూపించాక ఓటరు వివరాలను తన దగ్గర ఉన్న జాబితాతో సరిపోల్చుకుంటారు. ఆ కేంద్రంలో అక్కడే ఉన్న వివిధ పార్టీల ఏజెంట్లు కూడా ఆ ఓటరు పేరు, వరుస క్రమం చెక్ చేసుకుంటారు.



2 అప్పుడు ఓటరు పక్కనే ఉన్న రెండవ అధికారి వద్దకు వెళ్లాలి. సదరు అధికారి కూడా ఓటరు వివరాలను మరోసారి పరిశీలిస్తారు. ఓకే అని భావించాక ఆ ఓటరు నుంచి సంతకం తీసుకుంటారు. నిరక్షరాశ్య ఓటరైతే వేలిముద్ర తీసుకుంటారు. తర్వాత ఓటరు ఎడమచేతి చూపుడు వేలి చివరిన సిరా గుర్తు పెడతారు.



3 సిరా ముద్ర వేశాక మూడో అధికారి వద్దకు వెళ్లాలి. ఆ అధికారి కూడా స్లిప్ వివరాలను చెక్ చేస్తారు. కంట్రోల్ యూనిట్ మీట నొక్కి ఓటు రిలీజ్ చేస్తారు. ఓటు రిలీజ్ చేయకముందు కంట్రోల్ యూనిట్‌పై ఎడమ వైపు ఆకుపచ్చ రంగు ఎల్ఈడీ లైట్ వెలుగుతూ ఉంటుంది. ఓటు రిలీజ్ చేశాక కుడివైపు ఎరుపు రంగు లైట్ వెలుగుతుంది. దీనిని ఓటరు పరిశీలిస్తే మంచింది.



4 నాలుగోదశలో ఓటరు బ్యాలట్ యూనిట్ ఉన్నచోటకు వెళ్లాలి. ఆ యూనిట్‌పై అతికించిన బ్యాలట్ పేపరుపై అభ్యర్థుల పేర్లు, గుర్తులు ఉంటాయి. తనకు నచ్చిన అభ్యర్థి పేరు, గుర్తు ఉన్న మీట నొక్కాలి. వెంటనే దాని పక్కన బాణం గుర్తులో ఎర్రని లైట్ వెలుగుతుంది. వెంటనే బీప్ అనే శబ్దం వస్తుంది. తర్వాత బ్యాలట్ యూనిట్‌పై ఆకుపచ్చ రంగులైట్ ఆరిపోతుంది.



5 ఆ యూనిట్ దగ్గర లోనే వీవీప్యాట్ పరికరం నుంచి ఒక స్లిప్ కనిపిస్తుంది. ఓటు వేసిన అభ్యర్థి పేరు, గుర్తు కనిపిస్తాయి. ఇది కొద్ది క్షణాలపాటే కనిపిస్తుంది. ఓటరు తాను వేసిన ఓటు సదరు అభ్యర్థికి పడిందో లేదో తెలుసుకునేందుకు ఇదో అవకాశం.



- ఒకేసారి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు జరుగుతున్నందున రెండు బ్యాలట్ యూనిట్లు ఉంటాయి. ఇద్దరు అభ్యర్థులకు వేరువేరుగా ఓటు వేయాల్సి ఉంటుంది.
- ఓటు మీట నొక్కిన తరువాత బీప్ అనే శబ్దం రాకపోతే ఓటు పడలేదని గమనించాలి. సందేహమొచ్చినా.. తేడా ఉన్నట్లు గుర్తించినా వెంటనే మాక్ పోల్ స్లిప్ ద్వారా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారికి ఫిర్యాదు చేయాలి.

ఓటరు గుర్తింపు కార్డులివే..



పోలింగ్ రోజున ప్రతి ఒక్కరు తమతో పాటు పోలింగ్ స్టేషన్‌కు విధిగా వ్యక్తిగత గుర్తింపు కార్డును తీసుకెళ్లాలి. లేని పక్షంలో ఎన్నికల అధికారులు తిరస్కరించడానికి అవకాశం ఉంది. ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఫొటో ఓటరు గుర్తింపుకార్డు లేదా 12రకాల కార్డులను మాత్రమే ఎన్నికల అధికారులు పరిగణనలోకి తీసుకున్నారు. ఓటరు ఐడీ (ఎపిక్‌కార్డు) లేని వారు ఈ 12 రకాల కార్డులలో ఏదో ఒకకార్డు ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవచ్చు.

1. ఇండియన్ పాస్‌పోర్టు 2. ఆధార్‌కార్డు 3. డ్రైవింగ్ లైసెన్సు 4.సర్వీసు గుర్తింపు కార్డు(కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు/ పీఎస్‌యూలు/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు తమ ఉద్యోగులకు జారీ చేసినవి) 5. పాస్‌బుక్ (ఫోటోతో పాటు బ్యాంకు/ పోస్టాఫీసుల్లో జారీ చేసినవి) 6. పాన్‌కార్డు 7. స్మార్ట్‌కార్డు(కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేసినవి) 8. ఉపాధి హామీపథకం జాబ్‌కార్డు 9. ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు (కార్మిక మంత్రిత్వశాఖ పథకం కింద జారీ చేసినవి) 10. ఫోటో పింఛను పత్రం 11. ప్రత్యేక వైకల్యం కార్డు(కేంద్ర ప్రభుత్వం జారీచేసింది) 12. అధికారిక గుర్తింపు కార్డు(ఎంపీలు/ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలకు జారీ చేసినవి)

- తిరుపతి (నేరవిభాగం)/తిరుపతి(కలెక్టరేట్)

www.andhrajyothy.com
సోమవారం 13 మే 2024

జన చైతన్యం



తిరుపతి ప్రచారంలో చంద్రబాబు,పవన్



తిరుపతి రోడ్‌షోలో నడ్డా

సమరం సాగిందిలా...

పోలింగ్ ఘడియలు సమీపించాయి. ఓటేసేందుకు నరాలు తెగే ఉత్కంఠ రేపిన క్షణాలు దగ్గరపడ్డాయి. ఎన్నికల నోటిఫికేషన్ మొదలు గడచిన పాతిక రోజులుగా ఎన్నో పరిణామాలు వడివడిగా చోటుచేసుకున్నాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఆరంభంలో అసమ్మతులు.. ముఖ్య నేతల జోక్యంతో కుదిరిన సమన్వయం..హోరెత్తించిన ప్రచారంలో పాలుపంచుకున్న అగ్ర నాయకులు..కురిపించిన హామీలు..అధికార పార్టీని తుదివరకూ ముచ్చెమటలు పట్టించిన చేరికలు..గడచిన 24 గంటల్లో బేరసారాలు.. లాంటి పలు ఆసక్తికర సంఘటనలతో సాగిన ఎన్నికల సమరం శనివారం సాయంత్రానికి క్లైమాక్సుకు చేరుకుంది.. వాటిని ఒకసారి మననం చేసుకుంటే...

- తిరుపతి (ఆంధ్రజ్యోతి)

అగ్రనేతలతో హోరెత్తిన ప్రచారం

అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. తిరుపతిలో వైసీపీ అభ్యర్థి అభినయ్‌రెడ్డి ప్రత్యక్ష ప్రచారంలో పెద్దగా పాల్గొనలేదు. మిగిలిన అభ్యర్థులు ప్రత్యక్ష ప్రచారంలో తలమునకలయ్యారు.

చంద్రబాబు: గూడూరు, నాయుడుపేట, శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరు, తిరుపతిలలో బహిరంగసభలు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు.

నారా లోకేష్: చంద్రగిరిలో హలో లోకేష్ పేరిట యువతతో ముఖాముఖీ సమావేశమయ్యారు. తిరుపతిలో రోడ్‌షో నిర్వహించారు.

నందమూరి బాలకృష్ణ: వెంకటగిరి, గూడూరు, సూళ్ళూరుపేట, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో పర్యటించారు.

పవన్ కళ్యాణ్: తిరుపతి రోడ్‌షో సూపర్ హిట్ చేశారు.

జేపీ నడ్డా: బీజేపీ అధ్యక్షుడు తిరుపతి రోడ్‌షోకు హాజరయ్యారు. లోకేష్, నాగబాబు కూడా ఇందులో పాల్గొన్నారు.

వైఎస్ జగన్: శ్రీకాళహస్తిలో డ్రైవర్లతో ముఖాముఖి సమావేశమయ్యారు. వెంకటగిరి, నాయుడుపేట, పుత్తూరుల్లో సభలకు హాజరయ్యారు.

వైఎస్ షర్మిల: శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరుల్లో పర్యటించి ఎన్నికల సభల్లో పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ: చంద్రగిరిలో టీడీపీకి మద్దతుగా రెండు సార్లు పర్యటించారు.

వంగవీటి రాధాకృష్ణ: చంద్రగిరిలో టీడీపీకి మద్దతుగా కాపులతో సమావేశమయ్యారు.

- జతకట్టిన కూటమి నాయకులు
- అసంతృప్తి వీడి విజయానికి కృషి
- అధికార వైసీపీకి అసమ్మతుల బొప్పి
- పార్టీ అగ్ర నాయకుల పర్యటనలు
- జిల్లా అభివృద్ధికి పలు హామీలు
- ఓట్ల కొనుగోలుకు తాయిలాలు
- పాతిక రోజుల ఉత్కంఠకు నేడు తెర



తిరుపతిలో చంద్రబాబు,పవన్

ముఖ్య నేతల హామీలివే!

చంద్రబాబు:

- గూడూరును నెల్లూరు జిల్లాలో విలీనం చేస్తా.
- శ్రీకాళహస్తి-తిరుపతి-కాణిపాకంలను టెంపుల్ కారిడార్ చేసి టూరిజం హబ్‌గా అభివృద్ధి పరుస్తా.
- తిరుపతి-శ్రీకాళహస్తి, నెల్లూరులను కలిపి ట్రైసిటీగా అభివృద్ధి చేస్తా.
- గాలేరు-నగరి, హంద్రీ-నీవా, సోమశిల-స్వర్ణముఖి ప్రాజెక్టులు పూర్తి చేస్తా.
- సత్యవేడును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా. సాగునీటి ప్రాజెక్టులను ఆధునీకరిస్తా. బైపాస్ రోడ్లు, సత్యవేడు డిగ్రీ కాలేజీకి శాశ్వత భవనాలు నిర్మిస్తా. సత్యవేడు, వరదయ్యపాలెంలను నగర పంచాయతీలుగా అప్‌గ్రేడ్ చేస్తా.

నారా లోకేశ్: చంద్రగిరిలో ఐటీ కంపెనీలు ఏర్పాటు చేయిస్తా. **వైఎస్ జగన్:** పులికాట్ పూడికతీత పనులు చేయిస్తా.

కూటమిలో సర్దుబాటు..

వైసీపీలో తలపోటు

కూటమి మధ్య ఆరంభంలో లుకలుకలు కొంత కలవరపెట్టాయి. తిరుపతిలో టీడీపీ నుంచీ టికెట్ ఆశించినా దక్కని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఊకా విజయ్‌కుమార్, జేబీ శ్రీనివాస్, జనసేన నుంచి హరిప్రసాద్, కిరణ్ రాయల్, బీజేపీ పక్షాన భానుప్రకాష్ రెడ్డి తదితరులు అసమ్మతి స్వరం వినిపించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నాగబాబుల చొరవతో వీరంతా సర్దుకున్నారు.



పుత్తూరు ప్రచారంలో జగన్

- చంద్రగిరిలో డాలర్స్ దివాకర్‌రెడ్డి, బడి సుధా యాదవ్ వంటివారు సర్దుకుని టీడీపీలో చేరి అభ్యర్థి విజయానికి పనిచేస్తున్నారు.
- నగరిలో వైసీపీ టికెట్ రోజాకు వద్దని పోరాడిన అసమ్మతి నేతలు తుదకు పార్టీనే వీడారు.
- శ్రీకాళహస్తిలో ఎస్సీవీ నాయుడు, కోలా ఆనంద్, నగరం వినుత వంటి అధినేతల నిర్ణయాలకు తలొగ్గి అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు.
- సత్యవేడులో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలం టీడీపీ అభ్యర్థి అయ్యారు. చిత్తూరు జిల్లా నుంచీ నూకతోటి రాజేశ్ ఇక్కడ వైసీపీ అభ్యర్థిగా తెర మీదకు వచ్చారు. టికెట్ ఆశించిన టీడీపీ నేతల్లో హేమలత, డాక్టర్ హెలెన్‌లు సైలెంటయ్యారు. జేడీ రాజశేఖర్ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలోకి దిగి సస్పెండయ్యారు.
- సూళ్ళూరుపేట టీడీపీ టికెట్ మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం కుమార్తె విజయశ్రీకి దక్కగా ఆ పార్టీలో అన్ని వర్గాలూ ఒక్కటై ఎన్నికల్లో పనిచేస్తున్నాయి. వైసీపీలో వర్గ విభేదాలు ఇంకా పెరిగాయి.
- గూడూరులో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే వరప్రసాద్ బీజేపీలో చేరి తిరుపతి ఎంపీ టికెట్ సాధించారు. ఎమ్మెల్సీ మురళీధర్ వైసీపీ అభ్యర్థిగా అక్కడ పోటీలో దిగారు.
- వెంకటగిరిలో టీడీపీ టికెట్ తొలుత మాజీ ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ కుమార్తె లక్ష్మీసాయిప్రియకు దక్కగా నామినేషన్ల చివరి క్షణంలో రామకృష్ణకే టికెట్ ఇచ్చారు. అక్కడ వైసీపీ అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పార్టీలో వర్గ విభేదాలతో సతమతమవుతున్నారు.

వైసీపీ నుంచీ టీడీపీలోకి భారీగా చేరికలు

నగరిలో రోజాకు టికెట్ వద్దని పోరాడి అలసిన వైసీపీ ముఖ్యనేతలు చక్రపాణిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, లక్ష్మీపతి రాజు, అమ్ములు మొదలియార్ వంటివారు పార్టీ వీడి టీడీపీలో చేరారు. తిరుపతిలో వైసీపీ నుంచీ బీసీ నేత అన్నా రామచంద్రయ్య సహా పలువురు వైసీపీ కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు పార్టీ వీడారు. చంద్రగిరిలో డాలర్స్ దివాకర్‌రెడ్డి, బడి సుధాయాదవ్, పాకాల జడ్పీటీసీ నంగా పద్మజ, సాయినగర్ మాజీ సర్పంచ్ గణపతి నాయుడు, పారిశ్రామికవేత్త రమణమూర్తి వంటి వారు టీడీపీలో చేరారు. వెంకటగిరి ఎంపీపీ తనూజ, సైదాపురం జడ్పీటీసీ ప్రసన్న, మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్‌రావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, పెంచలకోన ఆలయ ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి తదితరులు వైసీపీ నుంచీ టీడీపీలో చేరారు. శ్రీకాళహస్తి మున్సిపల్ మాజీ ఛైర్మన్ ముత్యాల పార్థసారథి, శాప్ డైరెక్టర్ వీరరాఘవులు టీడీపీలో చేరారు. నగరిలో అశోక్ రాజు టీడీపీ నుంచీ, తిరుపతిలో నవీన్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ నుంచీ బీజేపీలో చేరారు.

ఓటు..నోటు బేరసారాలు

మున్నెన్నడూ లేనివిధంగా ఈసారి ఓటు బేరసారాలు జరిగాయి. గరిష్ఠంగా ధర రూ. 3500 వరకూ పలికింది. వెంకటగిరిలో వైసీపీ రూ. 3500, టీడీపీ రూ. 2500 చొప్పున, గూడూరులో వైసీపీ రూ. 1500 నుంచీ రూ. 2 వేలు, టీడీపీ రూ. వెయ్యి వంతున ఓటర్లకు పంపిణీ చేశాయి. సూళ్ళూరుపేటలో ఇరుపార్టీలూ రూ. వెయ్యి చొప్పున పంపిణీ చేశాయి. వైసీపీ అదనంగా మద్యం అందజేసింది. శ్రీకాళహస్తిలో వైసీపీ నాయకులు రూ. 3500, చీరలు, ముక్కుపుడక, వెండి మెట్టెలు ఇచ్చారు. టీడీపీ నాయకులు రూ. 2 వేలు లెక్కన పంచారు. సత్యవేడులో వైసీపీ రూ. 1500, టీడీపీ రూ. వెయ్యి వంతున, నగరిలో వైసీపీ రూ. 2 వేల నుంచీ రూ. 2500, టీడీపీ రూ. వెయ్యి వంతున ముట్టజెప్పాయి. తిరుపతి, చంద్రగిరిలలో ఇరు పార్టీల వారూ రూ. 2 వేలు వంతున అందజేశారు.

కనిపించని మద్యం ప్రభావం

ఈ ఎన్నికల్లో మద్యం ప్రభావం పెద్దగా కనిపించకపోవడం విశేషం. సూళ్ళూరుపేట, నగరి నియోజకవర్గాల్లో వైసీపీ వర్గీయులు నగదుకు తోడు మద్యం పంపిణీ చేశారు తప్పితే మిగిలిన నియోజకవర్గాల్లో మద్యం పంపిణీ జరగలేదు.

ఓటర్లలో పైమెట్టు.. ప్రాతినిధ్యం తీసికట్టు

- జిల్లా ఓటర్లలో మహిళలే అధికం
- ఎన్నికల బరిలో అతితక్కువ ప్రాధాన్యం



జిల్లాలో అభ్యర్థుల విజయాన్ని ప్రభావితం చేసే స్థితిలో మహిళా ఓటర్లున్నా చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం అంతంతమాత్రంగానే ఉంటోంది. ఈసారి ఎన్నికలు జరిగే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సంఖ్యాపరంగా ఓటర్లలో వీరెక్కువగానే ఉన్నారు. జిల్లా అధికారులు విడుదల చేసిన తుది జాబితా ప్రకారం 18,12,980 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుష ఓటర్ల కంటే 46,136 మంది మహిళలు ఎక్కువగా ఉన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో అధిక సంఖ్యలో అంటే 1,62,109మంది మహిళా ఓటర్లున్నారు. అయినా జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల నుంచి ప్రధాన రాజకీయ పార్టీల నుంచి ఇద్దరే పోటీపడుతున్నారంటే వీరి ప్రాతినిధ్యం ఏమేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. సూళ్లూరుపేట నుంచి నెలవల విజయశ్రీ (టీడీపీ),నగరి బరిలో ఆర్కే రోజా(వైసీపీ) బరిలో ఉన్నారు.

ప్రతి ఎన్నికలో అంతంతమాత్రం

అనుకున్నట్టుగా మహిళాబిల్లు అమలైతే 2029లో జరిగే అసెంబ్లీ, లోక్‌సభల్లో సగం సీట్లు మహిళలకు కేటాయించాల్సిందే. అప్పటివరకూ వీరు అరకొరతో సరిపెట్టుకోవల్సిందేనని చరిత్ర చెబుతోంది. ఈ ఎన్నికల వేళ ప్రస్తుత, పూర్వపు ఉమ్మడి జిల్లా నుంచి మహిళా ప్రాతినిధ్యం ఒకసారి పరిశీలిస్తే.. కుతూహలమ్మ అయిదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వేపంజరి నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు గెలిచారు. జీడీనెల్లూరు ఏర్పడ్డాక 2009లో ఒకసారి విజయం సాధించారు. అయిదు సార్లు గెలిచినా ఈమె హ్యాట్రిక్ మిస్సయ్యారు. ఆ ఘనతను చంద్రగిరి నుంచి 1999, 2004,2009లలో వరుసగా ఎన్నికైన గల్లా అరుణకుమారి దక్కించుకున్నారు. ఈమె అంతకుముందు 1989లో కూడా చంద్రగిరి నుంచి గెలిచారు. సుగుణమ్మ(తిరుపతి-2015), రోజా (నగరి-2014,2019),హేమలత (సత్యవేడు-2009), లలితకుమారి (పలమనేరు-2009),ఝాన్సీలక్ష్మి(చిత్తూరు-1983), సత్యప్రభ (చిత్తూరు-2014),అనసూయమ్మ(తంబళ్లపల్లి-1967, 1972),ఏవీ లక్ష్మీదేవమ్మ (తంబళ్లపల్లి-1985, 1994) ప్రాతినిధ్యం వహించారు. తొలినాళ్లలో పుంగనూరు నుంచి 1970,1972లలో రాణి సుందర్మణి గెలుపొందారు.తిరుపతి జిల్లాలో విలీనం కాక మునుపు వెంకటగిరి నుంచి నేదురుమల్లి రాజ్యలక్ష్మి 1999,2004లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

- తిరుపతి(కలెక్టరేట్)

జిల్లాలో ఓటర్ల గణాంకాలు

నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
గూడూరు	1,19,164	1,26,007	34	2,45,205
సూళ్లూరుపేట	1,18,094	1,24,492	24	2,42,610
వెంకటగిరి	1,18,888	1,24,690	4	2,43,582
చంద్రగిరి	1,52,988	1,62,109	62	3,15,159
తిరుపతి	1,49,846	1,52,622	35	3,02,503
శ్రీకాళహస్తి	1,19,973	1,28,549	14	2,48,536
సత్యవేడు	1,04,377	1,10,997	11	2,15,385
మొత్తం	8,83,330	9,29,466	184	18,12,980

కరెంటు పోయినా ఈవీఎం ఓకే..

కరెంటు పోతే ఈవీఎం పనిచేయదా? ఓటు వేసే సమయంలో కరెంటు పోతే ఈవీఎం పనిచేస్తుందా లేదా అన్న సందేహం చాలామందిలో ఉండొచ్చు. కానీ మన ఈవీఎంలు విద్యుత్ కనెక్షన్లు లేకపోయినా పనిచేస్తాయి. సాధారణ 7.5 వోల్ట్ ఆల్కలిన్ పవర్‌ప్యాక్‌తో పనిచేస్తాయి

● మొరాయిస్తే...

ఈవీఎంలు మొరాయిస్తే పోలింగ్‌కు అంతరాయం కలుగుతుంది. ఈవీఎంలో కంట్రోల్ యూనిట్ (సీయూ), వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్ (బీయూ) మూడు సక్రమంగా పనిచేయాలి. సీయూ, బీయూ పనిచేయకపోతే వాటితో పాటు వీవీ ప్యాట్‌ను మార్చి తనిఖీ చేస్తారు. సీయూ బ్యాటరీ, వీవీ ప్యాట్ పనిచేయకపోతే వాటిని మాత్రమే మారుస్తారు. పోలింగ్ మధ్యలో మొరాయించినా, పనిచేయకపోయినా కొత్తవి ఏర్పాటు చేస్తారు. అప్పటివరకు పోలైన ఓట్ల వీవీప్యాట్లను భద్రపరుస్తారు. ఓట్ల లెక్కింపు అనంతరం వీవీ ప్యాట్లతో ఫలితాలు తారుమారయ్యే అవకాశం ఉంటేనే వీవీ ప్యాట్లను లెక్కిస్తారు.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

ఖైదీలకూ ఓటు అవకాశం

వివిధ కారణాలతో జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కూడా ఓటుహక్కు వినియోగించుకోవచ్చు. వారు తమ నియోజకవర్గం, పోలింగ్‌బూత్, ఓటరు క్రమసంఖ్యను తెలియజేస్తూ జైలు అధికారిని రాతపూర్వకంగా కోరాలి. వారి అభ్యర్థన లేఖను జిల్లా ఎన్నికల అధికారులకు ఆయన అందజేస్తారు. ఆ దరఖాస్తును పరిశీలించాక రిటర్నింగ్ ఆఫీసర్ పోస్టల్ బ్యాలెట్‌ను తెప్పించి ఖైదీలకు ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. పీడీ చట్టం కింద ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో కడప సెంట్రల్‌జైలులో ఉన్న ఓ ఖైదీ ఇలా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి మాత్రం అవకాశం కల్పించారు. మిగిలిన ఖైదీలెవరూ పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోలేదని అధికారులు తెలిపారు. కాగా మానసికవైకల్యం ఉన్నవారికి ఓటు వేసే అవకాశం ఉండదు.

-తిరుపతి(కలెక్టరేట్)

చూపుడు వేలు లేకుంటే సిరాచుక్క ఇలా...

సాధారణంగా పోలింగ్ బూత్‌లోకి వెళ్లగానే స్లిప్ వివరాలు పరిశీలించాక ఓటు వేసే ముందు ఎడమచేతి చూపుడు వేలిమీద నీలిరంగు సిరా చుక్క పెడతారు. ఈ సిరాచుక్క ఉందంటే ఓటేసినట్లు గుర్తు. ఒకవేళ ఓటరు ఎడమ చేతికి చూపుడు వేలు లేకపోతే ఏ వేలుకు సిరా చుక్క పెడతారనే సందేహం కొందరికి రావచ్చు. గతంలో దీనిపై అధ్యయనం చేసిన ఎన్నికల సంఘం ప్రత్యామ్నాయ విధానాన్ని సూచించింది. మధ్య వేలు లేదా బొటన వేలుమీద సిరా చుక్క పెట్టొచ్చని పేర్కొంది. కుడి చేయి చూపుడు వేలుకు, ఉంగరం వేలుకు కూడా ఈచుక్క పెట్టవచ్చు. రెండు చేతులకు వేళ్ళు లేకపోతే ఏంచేస్తారనుకుంటున్నారా.. అలాంటి పరిస్థితి ఎదురైతే చేతిపై భాగంలోనూ సిరా చుక్క పెట్టే వెసులుబాటు కల్పించింది.

- తిరుపతి (నేరవిభాగం)

మన ఓటే మన గళం

యూట్యూబ్‌లో సునాదవాణి పాటలతో ఓటరు చైతన్యం

మన ఓటే మన గళం.. మన ఓటే మన ఆయుధం అంటూ పాటల రూపంలో జనచైతన్య కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది తిరుపతికి చెందిన సునాదవాణి సంస్థ. ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ఓటు వేయాలనే పిలుపును పాట, ఆట రూపంలో ఆల్బమ్‌లు రూపొందించి యూట్యూబ్‌లో విడుదల చేశారు. మన ఓటు మనం వేయకపోతే దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందనే హెచ్చరిక వీరి పాటల్లో చేశారు. ఈ పాటలను సునాదవాణి వ్యవస్థాపక అధ్యక్షులు వాణిశ్రీ రాసి, స్వరకూర్చారు. శిరీష, తనుశ్రీ, వసుప్రదలు పాడారు. సునాదవాణి పేరుతో యూట్యూబ్‌లో ఈ పాటలు చూడచ్చు.

- తిరుపతి




బాధ్యత ఓటరుదే!

పైచేయి ప్రలోభాలదా.... విచక్షణదా?

తిరుపతి, మే 12 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్‌కు సమయం ఆసన్నమైంది. ఐదేళ్ళకో మారు పాలకుల రాతలు మార్చే అపూర్వ ఆయుధం ఓటరు చేతికొచ్చింది. దాన్ని వినియోగించుకునే క్రమంలో పైచేయి ప్రలోభాలదా... విచక్షణదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారుతోంది. గత ఎన్నికల్లో భావోద్వేగాలతో ఓటర్లు ప్రభావితమైన పర్యవసానం జిల్లావ్యాప్తంగా ఇసుక, గ్రావెల్, మట్టి, ఎర్రచందనం వంటి రూ. వేల కోట్ల విలువైన ప్రకృతి వనరుల దోపిడీ జరిగింది. ప్రజావసరాలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూములు, ఆలయాల నిర్వహణకు ఆసరా కావాల్సిన మఠం భూములూ దురాక్రమణకు గురయ్యాయి. 36 వేల ఓటరు కార్డులను అక్రమంగా డౌన్‌లోడ్ చేయడం ద్వారా తయారైన నకిలీ ఓటరు కార్డులతో తిరుపతి పరువు ప్రతిష్టలు దేశవ్యాప్తంగా పలుచనయ్యాయి. ప్రశ్నించిన వారిని దాడులు, దౌర్జన్యాలతో గొంతునొక్కే సంస్కృతి సరికొత్తగా ఊపిరి పోసుకుంది. ఈ అస్తవ్యస్త పరిస్థితులను సరిదిద్ది బాధ్యతగా పనిచేసే ప్రతినిధిని ఎంచుకోవాల్సిన బాధ్యత ఓటరుపై పడింది.

నివురుగప్పిన నిప్పులా తిరుపతి, చంద్రగిరి

జిల్లాలో ప్రత్యేకించి తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా వుంది. గతానుభవాల దృష్ట్యా ఈ రెండు చోట్లా అధికార పార్టీ నేతలు కండబలాన్ని, దౌర్జన్యకర సంస్కృతిని ప్రదర్శించి పైచేయి సాధించే అవకాశముందన్న ప్రచారం వుంది.ప్రతిపక్షాలు చేసిన అసంఖ్యాక ఫిర్యాదులతో స్పందించిన ఎన్నికల కమిషన్ ఈ రెండు నియోజకవర్గాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్‌కు, కేంద్ర సాయుధ బలగాల మొహరింపునకు నిర్ణయం తీసుకుంది. వంద శాతం వెబ్ కాస్టింగ్ వల్ల పోలింగ్ కేంద్రాల్లోపల అక్రమాలు కొంత మేరకు తగ్గడానికి అవకాశముంది. అయితే వెలుపల దౌర్జన్యాలను అడ్డుకోగలిగిన స్థాయిలో సాయుధ బలగాల కేటాయింపు జరగలేదు. ఘటన జరిగాక సమాచారమందుకుని అక్కడికి చేరుకునే అవకాశమే తప్ప అన్ని కేంద్రాల వద్దా తగినంత సంఖ్యలో సాయుధ బలగాలు బందోబస్తు నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదు. తిరుపతిలో అధికార పార్టీ నేతలు పోలింగ్ దగ్గరపడేకొద్దీ అభద్రతకు లోనవుతున్నట్టు వారి వ్యవహార శైలి చెప్పకనే చెబుతోంది. అసాం



ఘిక శక్తులు అందుబాటులో వుండడంతో పోలింగ్ రోజున వారు ఘర్షణలకు పాల్పడి పోలింగ్ శాతాన్ని తగ్గించేందుకు ప్రయత్నించే అవకాశముంది. ఇక చంద్రగిరి విషయానికొస్తే ఇరు పార్టీలూ ఢీ అంటే ఢీ అనేలా సర్వశక్తుల్నీ మొహరించాయి. ఎక్కడ ఏ చిన్న అవకాశం దొరికినా ఇరువర్గాల నడుమా ఘర్షణలు తలెత్తే ప్రమాదం కనిపిస్తోంది. ఎక్కడో ఒక్కచోట చిన్నపాటి వాగ్వాదాలు కూడా నియోజకవర్గవ్యాప్తంగా ఉద్రిక్తతలను సృష్టించే అవకాశాలున్నాయి.

భయపెడుతున్న గతానుభవాలు

గడచిన ఐదేళ్లలో జిల్లా అనేక ఒడిదుడుకుల్ని చవిచూసింది. ముఖ్యంగా ప్రజాస్వామ్యానికి అనేక సందర్భాల్లో ప్రమాదం తలెత్తింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలకు అంతే లేకుండా పోయింది. ప్రతిపక్ష పార్టీలు, స్వతంత్రులు స్వేచ్ఛగా నామినేషన్ వేసే పరిస్థితి కూడా లేకపోయింది. దౌర్జన్యంగా అడ్డుకుని నామినేషన్ పత్రాలు లాక్కోవడం, చించేయడం వంటి ఘటనలు జరిగాయి. వాటిని అధిగమించి నామినేషన్ వేసిన వారిని బెదిరించి, ప్రలోభపెట్టి విత్ డ్రా చేయించిన ఉదంతాలూ అనేకం. అభ్యర్థుల పేరిట ఫోర్జరీ సంతకాలతో నామినేషన్లు ఉపసంహరణ చేయించిన వైనాలు వున్నాయి. అప్పట్లోనే ఈ వైఫల్యాలకు కలెక్టర్ భరత్ నారాయణ గుప్తా, తిరుపతి అర్బన్ ఎస్పీ ఆవుల రమేష్‌రెడ్డి, పలమనేరు డీఎస్పీ, పుంగనూరు, శ్రీకాళహస్తి సర్కిల్ ఇన్స్పెక్టర్లపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ బదిలీ వేటు వేశారు. ఇక తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల నాటి ఘటనలు తెలిసిందే. 36 వేల ఎపిక్ కార్డులు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ నుంచీ అక్రమంగా డౌన్‌లోడ్ చేసి వాటికి నకిలీ కార్డులు తయారు చేయడాన్ని ఏకంగా ఈసీయే నిర్ధారించింది. క్రిమినల్ కేసులు నమోదు చేయించింది. డిప్యూటీ తహసిల్దారు నుంచీ ఐఏఎస్ అధికారి దాకా పలువురిపై సస్పెన్షన్ వేటు వేసింది. నాటి దొంగ ఓటర్ల వ్యవహారంలో నమోదైన కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురు పోలీసు అధికారులు సైతం సస్పెండ్ అయ్యారు.

అధికార యంత్రాంగానికీ కత్తిమీద సాము

గత ఐదేళ్ళలో స్థానిక సంస్థల ఎన్నికలు, తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల నాటి చేదు అనుభవాలతో పాటు తాజా సార్వత్రిక ఎన్నికల్లోనూ పలు పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాతంగా పని చేయడం లేదన్న ఉద్దేశంతో జిల్లాకు వచ్చిన నెల రోజులకే కలెక్టర్ లక్ష్మీశాను ఈసీ బదిలీ చేసింది. వీటన్నింటి నేపథ్యంలో ఇపుడు ఎన్నికలు నిర్వహిస్తున్న జిల్లా అధికార యంత్రాంగానికి విధి నిర్వహణ కత్తిమీద సాములా మారుతోంది. ఏ చిన్న పొరపాటు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్న భయం అధికారులను వెంటాడుతోంది. దీంతో ఆచితూచి నిర్ణయాలు తీసుకుని అడుగు ముందుకు వేయాల్సి వస్తోంది. నోటిఫికేషన్ వెలువడ్డాక కూడా కొద్ది రోజులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరించినట్టు అనిపించినా ఈసీ తీసుకున్న పలు కఠిన నిర్ణయాలతో అధికారుల తీరు మారింది. తమ కెరీర్‌పై మచ్చ పడే అవకాశం ఎందుకివ్వాలన్న ఆలోచనో లేకుంటే అధికారం మారుతుందన్న అంచనాకు వచ్చారో తెలియదు కానీ జిల్లా యంత్రాంగం పెద్దగా విమర్శలకు, ఆరోపణలకు తావివ్వకుండా జాగ్రత్తపడుతోంది. అయితే యంత్రాంగం నిబద్ధతకు నేటి పోలింగ్ నిర్వహణే గీటురాయి కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతిపక్ష పార్టీలు, ప్రజానీకం సైతం వారి ప్రతి కదలికనూ వేయి కళ్ళతో పరిశీలిస్తోంది.

జన చైతనం

ఎన్నికల పోరు 'క్లైమాక్స్'కు చేరింది. సోమవారం పోలింగ్ జరగనుంది. నామినేషన్ల నుంచి పోలింగ్‌కు సమీపించే కొద్దీ జిల్లాలో ఫ్యాను స్పీడు తగ్గింది. సైకిల్ జోరు పెరిగింది. ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకత.. కూటమి నేతల ఐక్యత.. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో టీడీపీ అభ్యర్థుల్లో గెలుపు ధీమా కనిపిస్తోంది. అదే సమయంలో పంచాయతీలు, మున్సిపాలిటీలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేయడంపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఆగ్రహంతో ఉన్నారు. ఇన్నాళ్లు తమకు ప్రాధాన్యం లేదని గ్రామస్థాయి నాయకత్వమూ గుర్రుగా ఉంది. ప్రజల నుంచీ వ్యతిరేకత ఎదురవుతోంది. ఈ పరిణామాలన్నీ వైసీపీ అభ్యర్థులకు ఆందోళన కలిగిస్తున్నాయి. చివరి ప్రయత్నంగా పెద్ద ఎత్తున డబ్బు, మద్యం పంపిణీపై దృష్టి పెట్టారు.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి



మారిన రాజకీయ సమీకరణాలు

2019 ఎన్నికల్లో జిల్లాలోని కుప్పం మినహా మిగిలిన స్థానాలన్నీ వైసీపీకే దక్కాయి. ఇప్పుడు సమీకరణాలు మారాయి. టీడీపీకి తోడుగా జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడడం, ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉన్నాయి. ఇక, గతానికి భిన్నంగా చంద్రబాబు ముందస్తుగా అభ్యర్థుల్ని ప్రకటించారు. వీరంతా ప్రచారాల్లో దూసుకుపోతున్నారు. వైసీపీ అభ్యర్థులకు ఏమాత్రం తగ్గకుండా అన్నివిధాలా ముందంజలో ఉన్నారు. ఈ పరిణామాలతో టీడీపీ బలంగా మారింది. దీంతో అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ టీడీపీ శ్రేణులు గెలుపుపై ధీమాగా ఉన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు



చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన నగరి వైసీపీ నేతలు

ప్రభుత్వం మీదున్న వ్యతిరేకత, కూటమికి లభిస్తున్న ఆదరణతో వైసీపీ నుంచి టీడీపీలోకి పెద్దఎత్తున చేరికలు జరిగాయి. చిత్తూరులో మాజీ ఎమ్మెల్యేలు సీకే బాబు, ఏఎస్ మనోహర్, ఆర్.గాంధీ చేరారు. నగరిలో శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్, చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఏలుమలై, విజయపురం నాయకులు లక్ష్మీపతిరాజు, రెడ్డివారి భాస్కర్‌రెడ్డి తదితరులు వైసీపీని వీడారు. పలమనేరు నియోజకవర్గంలోని పెద్దపంజాణి మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి టీడీపీ చేరారు. పుంగనూరులో టీడీపీ నుంచి రెండు సార్లు పోటీ చేసి 2019లో వైసీపీ చేరిన వెంకట రమణరాజు సొంతగూటికే చేరారు. వీరంతా టీడీపీ ప్రచారాల్లో ముందుకు సాగుతున్నారు. ఇక, అన్ని నియోజకవర్గాల్లోనూ వందల కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి మారిపోయాయి.

- పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, డిప్యూటీ సీఎం నారాయణస్వామి మేనల్లుడు రమేష్‌బాబు వైసీపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. పూతలపట్టు, జీడీనెల్లూరులలో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలోకి దిగారు.
- గత ఎన్నికల్లో పుంగనూరు నుంచి టీడీపీ తరఫున పోటీ చేసిన అనీషారెడ్డి దంపతులు.. పూతలపట్టు, జీడీనెల్లూరులో పోటీ చేసిన లలితకుమారి, హరికృష్ణ వైసీపీలో చేరారు. వీరెవరూ ఆ పార్టీలో క్రియాశీలకంగా కనిపించలేదు.

'క్లైమాక్స్'కు ఎన్నికల పోరు

- నేడు పోలింగ్
- ప్రభుత్వంపై వ్యతిరేకత.. కూటమికి ఆదరణ
- జిల్లాలో సైకిల్ జోరు.. వైసీపీ బేజారు
- నమ్మకంలేని చోట్ల ఎక్కువ నగదు, మద్యం పంపిణీ



సోదరుడితో కలిసి కుప్పంలో భువనేశ్వరి ప్రచారం

ప్రచారాల్లో టీడీపీ ముందంజ

వైసీపీ అభ్యర్థులతో పోల్చుకుంటే జిల్లాలో టీడీపీ అభ్యర్థులు ప్రచారాల్లో ముందంజలో ఉన్నారు. ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ గెలవాలనే పట్టుదల నేతలు, శ్రేణుల్లో కనిపిస్తోంది. ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్లడిగారు. కుప్పంలో చంద్రబాబు తరఫున ఆయన సతీమణి భువనేశ్వరి అట్టహాసంగా నామినేషన్ వేయడంతో పాటు రెండుసార్లు నియోజకవర్గంలో ప్రచారం చేశారు. పుంగనూరులో మాజీ సీఎం కిరణ్ చంద్రబాబుతో కలిసి ఓసారి, చల్లా బాబు నామినేషన్ సమయంలో మరోసారి ప్రచారం చేసి పెద్దిరెడ్డి మీద తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. నగరిలో వైసీపీ అసంతృప్తుల్ని బుజ్జగించేందుకే రోజాకు సమయం సరిపోయింది. ఇంటింటి ప్రచారాలు చేయలేకపోయారు. వడమాలపేట మండలం వేమాపురం, ఎస్‌బీఆర్ ఆదిఆంధ్రవాడ గ్రామాల్లో రోజాను ప్రచారం చేయకుండా అడ్డుకున్నారు. ఇక్కడ గాలి భానుప్రకాష్ ఏడాదిగా ఇంటింటి ప్రచారం చేశారు. జీడీనెల్లూరులో టీడీపీ, వైసీపీ వర్గాలు జోరుగా ప్రచారం చేసుకున్నాయి.

పంపకాల్లో వైసీపీ ముందుభాగాన..

ఈ ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసీపీ నేతలు.. క్వారీలు, ఇసుక, కబ్జాలు, కర్ణాటక మద్యం వ్యాపారం వంటి దందాలకు పాల్పడ్డారు. ఈ అక్రమార్జనతో ఓటర్లకు పెద్దఎత్తున డబ్బులు పంపిణీ చేశారు. ముఖ్యంగా కుప్పం చరిత్రలో ఎప్పుడూ లేనంతగా ఓటుకు రూ.4 వేలు ఇస్తున్నారు. జిల్లాలోనే ఇది అత్యధికం. ఇక్కడ టీడీపీ రూ.2 వేలకే పరిమితమైంది. పుంగనూరులోనూ వైసీపీ రూ.3 వేలు చొప్పున ఇవ్వగా, టీడీపీ రూ.1500 ఇచ్చింది. నగరిలోనూ టీడీపీ రూ.వెయ్యి ఇస్తే.. వైసీపీ రూ.2 వేలు చొప్పున ఇచ్చింది. పలమనేరు, చిత్తూరులో రూ.2 వేలు, పూతలపట్టు, జీడీనెల్లూరులో రూ.1500 చొప్పున ఇరుపార్టీలూ పంపిణీ చేశాయి.

చంద్రబాబు హామీలు

- కుప్పంలో హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లు అందిస్తా.
- పలమనేరులో కైగల్ ప్రాజెక్టు, గంగనసరస్సు, పలు కాలేజీలు, గతంలో రద్దయిన పనుల పునరుద్ధరణ.
- నగరిలో మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, గాలేరు- నగరి ప్రాజెక్టు పూర్తి
- పుంగనూరులో ఐటీ టవర్, ఇంజనీరింగ్ కాలేజీ, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, మిల్క్ డెయిరీలు
- చిత్తూరులో యూనివర్సిటీ, అడవిపల్లె రిజర్వాయర్ నుంచి నగరానికి నీటి సరఫరా

జగన్ దండాలు


ప్రచార సభల్లో జగన్ తన గురించి గొప్పలు చెప్పడానికి.. విపక్షాలను తిట్టడానికే ప్రాధాన్యమిచ్చారు. స్థానికాంశాలను ప్రస్తావించలేదు. ఎలాంటి హామీలివ్వకుండా దండాలతో సరిపెట్టారు.

- చెరకు రైతులను ఆదుకుంటామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కార్వేటినగరంలో హామీ ఇచ్చారు.

అడిగినంత మద్యం అందించిన వైసీపీ

ఓటర్లకు డబ్బుతో పాటు మద్యం పంపకాల్లోనూ వైసీపీ అభ్యర్థులే ముందంజలో ఉన్నారని చెప్పవచ్చు. అధికారం అండగా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వైసీపీ అభ్యర్థులు భారీగా మద్యం తెచ్చుకున్నారు. మామిడి తోపుల్లో డంప్ చేసి పెట్టుకున్నారు. అడిగిన వాళ్లకు అడిగినంత మద్యం పంపిణీ చేశారు. ముఖ్యంగా నగరిలో రోజా మీద వ్యతిరేకత ఉండడంతో ఆమె డబ్బుతో పాటు లిక్కర్ కూడా పెద్దఎత్తున ఇచ్చారు. జీడీనెల్లూరులో ఇరుపార్టీలూ క్వార్టర్ చొప్పున అందించాయి.

అగ్రనేతల ప్రచారం



చంద్రబాబు: జిల్లాలో టీడీపీ అధినేత చంద్రబాబు అందరికంటే ఎక్కువ ప్రాంతాల్లో పర్యటించారు. బహిరంగ సభలు నిర్వహించారు. మార్చి 25, 26 తేదీల్లో కుప్పం, 27న పలమనేరు, పుత్తూరు ప్రాంతాల్లో, మే 7న పుంగనూరులో, మే 11న చిత్తూరులో ప్రచారం చేశారు.



జగన్: ఏప్రిల్ 3న పూతలపట్టులో సిద్ధం బహిరంగ సభ, మే 4న పలమనేరులో, మే 10న పుత్తూరులో ప్రచార సభల్లో పాల్గొన్నారు.



పీసీసీ అధ్యక్షురాలు షర్మిల: ఏప్రిల్ 15న కార్వేటినగరం, పలమనేరు, బంగారుపాళ్యం ప్రాంతాల్లో పర్యటించారు.

నందమూరి బాలకృష్ణ: ఏప్రిల్ 30న బంగారుపాళ్యం, చిత్తూరులో ప్రచార సభలను నిర్వహించారు.



కుప్పంలో ఓటు రేటు రూ.4 వేలు

అంతా గ్రానైట్ డబ్బు

కుప్పం, మే 12: ఒకటీ రెండూ కాదు.. ఏకంగా నాలుగు వేలు ధర పలికింది కుప్పంలో ఓటు. అధికార పార్టీ రేటు ఇది. ప్రతిపక్ష పార్టీ రూ.2 వేలతో సరిపెట్టింది. పుంగనూరులోనూ రూ.3వేలు దాటని ఓటు రేటు కుప్పంలో మాత్రం ఎందుకింత పెరిగిందనే చర్చ జరుగుతోంది. మూడేళ్ల కిందట జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటుకు రూ.5 వేలు చొప్పున పంపకాలు జరిగాయి. దీంతో జనం అసెంబ్లీకి ఇంతకన్నా ఎక్కువే ఇస్తారని ఆశించారు. జిల్లా అంతా ఇస్తున్నట్టు రూ.2వేలు ఇస్తే జనం అసంతృప్తితో రగిలిపోతారని వైసీపీ రూ.4వేలు పంచిందని చెబుతున్నారు. కాకపోతే మున్సిపల్ ఎన్నికల్లోలా కాకుండా కేవలం 60 శాతమందికి లోపే పంపిణీలు జరిగాయి. అయినా సరే ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వచ్చాయన్న ప్రశ్న విని పిస్తోంది. కుప్పం నియోజకవర్గంలో అధికారికంగా కంటే అనధికారికంగా గ్రానైట్ వనరులు అధిక సంఖ్యలో ఉన్నాయి. జిల్లా 'పెద్ద' కనుసన్నల్లో గ్రానైట్ వనరులను గుప్పిట్లో ఉంచుకుని, అక్రమంగా పిండిన కాసులను ఓట్ల కొనుగోలుకు వినియోగించారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కొసమెరుపేమిటంటే రూ.4వేలు తీసుకుంటున్న జనం మాత్రం జై చంద్రబాబు అనడం. అదేంది అంత డబ్బు తీసుకుని అనడిగితే..' మా డబ్బేగదా మాకు ఇచ్చిండేది' అని దబాయించి చెబుతున్నారు.

అభ్యర్థులే.. కానీ వాళ్లకు ఓటేసుకోలేరు

తమ గెలుపుకోసం అందరినీ ఓటడిగే ఆయా పార్టీల అభ్యర్థులు వాళ్లు. కానీ, వీళ్ల ఓటును వీళ్ల కోసం వేసుకోలేరు. ఎందుకంటే.. వీరికి ఇతర ప్రాంతాల్లో ఓటు హక్కు ఉంది. కుప్పంలో పోటీ చేస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు మంగళగిరి నియోజకవర్గంలో ఓటుంది. ఆయన తన కుమారుడి కోసం ఓటు వేయనున్నారు. తంబళ్లపల్లె వైసీపీ అభ్యర్థి అయిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలంలో ఓటుంది. నగరి టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్‌కు చంద్రగిరి నియోజకవర్గమైన రామచంద్రాపురం మండలం వెంకటాపురంలోను.. పూతలపట్టు కాంగ్రెస్ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు చిత్తూరు నియోజకవర్గంలోని చిత్తూరు రూరల్ మండలం వెంకటాపురం హరిజనవాడలో ఓటు హక్కు ఉంది. ఇక, చిత్తూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులదీ అదే పరిస్థితి. టీడీపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావుకు పర్చూరు నియోజకవర్గం.. వైసీపీ అభ్యర్థి, సిటింగ్‌ఎంపీ అయిన రెడ్డెప్పకు రాజంపేట పార్లమెంటు పరిధిలోని పుంగనూరు నియోజకవర్గంలో ఓటుంది. వీరంతా ఇతర అభ్యర్థులకు ఓటు వేయాల్సి ఉంటుంది.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

ప్రత్యేక గుర్తులతో మార్కింగ్


ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలోకి వచ్చే ఓటర్లను మూడు రకాలు (పురుషులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు)గా విభజించారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటరు ఆధారంగా అదనపు ప్రిసైడింగ్ ఓటరు జాబితాలో మార్కింగ్ చేస్తారు. పురుషులు వస్తే అడ్డగీత, మహిళలు వస్తే అడ్డగీతతో పాటు వారి ఓటరు క్రమసంఖ్యకు రౌండప్ చేస్తారు. ట్రాన్స్‌జెండర్లు వస్తే అడ్డగీతతో పాటు వారి క్రమ సంఖ్యకు స్టార్ గుర్తు వేస్తారు. ఈ విధానంతో కేటగిరీవారీగా పోలింగ్ శాతాన్ని లెక్కించడం సులువు అవుతుంది.

దివ్యాంగులకు ఉచిత రవాణా

దివ్యాంగులు ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల సంఘం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించింది. పోలింగ్ కేంద్రాల వద్ద వారికి సహాయం చేయడానికి సిబ్బందిని ఏర్పాటు చేశారు. పోలింగ్ గదిలోకి దివ్యాంగులు వెళ్లడానికి వీలుగా ర్యాంపులను నిర్మించారు. దివ్యాంగులకోసం 'సాక్ష్యం' అనే యాప్‌ను ఎన్నికల సంఘం రూపొందించింది. ఆ యాప్‌ను వారి సెల్‌ఫోన్‌లో ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని రిక్వెస్ట్ పంపితే వారికి ఉచిత రవాణా, సిబ్బంది సదుపాయం కల్పిస్తారు.

- చిత్తూరు కలెక్టరేట్

'టెండర్డ్ ఓట్' కోసం సెక్షన్ 49 (పీ)




పోలింగ్ రోజు దొంగ ఓటు వల్ల లేదా ఇతర కారణాలతో ఓటు హక్కు కోల్పోయి ఉంటే.. తిరిగి దానిని సాధించుకునే హక్కును ఎన్నికల సంఘం 1961లో సెక్షన్ 49(పీ) ద్వారా కల్పించింది. ఈ సెక్షన్ ద్వారా ఓటు పొందాలనుకుంటే.. వారు ముందుగా ప్రిసైడింగ్ అధికారిని కలవాలి. ఓటు కోల్పోయిన వ్యక్తి తానేనని నిరూపించుకోవాలి. అందుకు ఓటరు గుర్తింపు కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను సమర్పించాలి. ఎన్ఆర్ఐలు అయితే పాస్‌పోర్టు చూపించాలి. అప్పుడు ప్రిసైడింగ్ అధికారి ఇచ్చే ఫారం-17(బీ)లో పేరు, సంతకం చేసివ్వాలి. అప్పుడు వెనుకవైపు తన సంతకంతో ఉన్న టెండర్ బ్యాలెట్ పేపర్‌ను పీవో ఇస్తారు. దానిపై మనకు నచ్చిన అభ్యర్థికి ఓటువేసి, ఆ బ్యాలెట్ పేపర్‌ను పీవోకు అందించాలి. ఆయన ప్రత్యేక కవర్లో ఆ ఓటును భద్రపరచి కౌంటింగ్ కేంద్రానికి పంపిస్తారు. ఇలా పొందే ఓటుహక్కును టెండర్డ్ ఓట్ అని పిలుస్తారు. సెక్షన్ 49(పీ) ద్వారా పొందే ఓటు హక్కును ఈవీఎం ద్వారా వేసేందుకు అనుమతివ్వరు. మొత్తం ఓట్లలో ఈ ఓటును అదనపు ఓటుగా గుర్తిస్తారు. కౌంటింగ్ రోజున మిగిలిన ఓట్లను లెక్కించిన తర్వాతే ఈ ఓటుకు ప్రాధాన్యం ఉంటుంది. గెలుపు ఓటములు ఈ ఓటు ద్వారా సాధ్యమవుతుందని భావించినప్పుడు మాత్రమే దీనిని లెక్కిస్తారు.

- చిత్తూరు కలెక్టరేట్

శ్రీకాళహస్తి సత్యవేడు

శ్రీకాళహస్తి (అసెంబ్లీ)

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్
		
బొజ్జల సుధీర్‌రెడ్డి	బియ్యపు మధు	పోతుగుంట రాజేష్



స్వతంత్రులు: 5 మొత్తం : 15

సత్యవేడు (అసెంబ్లీ)

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్
		
కోనేటి ఆదిమూలం	నూకతోటి రాజేష్	బాలగురవం బాబు

స్వతంత్రులు: 9 మొత్తం : 15

తిరుపతి (ఎంపీ)

బీజేపీ	వైసీపీ	కాంగ్రెస్
		
వెలగపల్లి వరప్రసాదరావు	మద్దిల గురుమూర్తి	చింతా మోహన్

స్వతంత్రులు: 8 మొత్తం : 23

పోలింగ్‌కు సర్వం సిద్ధం



స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఎన్నికల సామగ్రిని ఉద్యోగులకు అప్పగిస్తున్న అధికారులు

సత్యవేడు, మే 12: పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం జరిగే ఎన్నికల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాల్లో నేటి ఉదయం 7నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని 279 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఎన్నికల సామగ్రిని ఆదివారం ఆర్వో నరసింహులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సత్యవేడులోని బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎం, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్స్, ఇతర సామగ్రిని అందజేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి ముందస్తుగా కాకుండా, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్దే పోలింగ్ కేంద్రాలను అలాట్ చేసి, ఆర్డర్ కాపీని అందజేశారు. సామగ్రిని సరిచేసుకున్న తరువాత పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు పోలీస్ భద్రత బలగాల మధ్య చేరుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తనిఖీ చేసి, అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,15,385 ఉండగా ఇందులో పురుషులు 1,04,377 మంది, మహిళలు 1,10,997, ఇతరులు 11 ఉన్నారు. కాగా నియోజకవర్గంలో తొలి ఓటరు బుచ్చినాయుడు కండ్రిగ మండలం తిమ్మభూపాలపురంలో ఉండగా చివరి ఓటరు సత్యవేడు మండలం దాసుకుప్పంలో ఉన్నారు.

శ్రీకాళహస్తి: నియోజకవర్గంలో మొత్తం 293 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు అవసరమైన ఈవీఎం యంత్రాలు, పరికరాలను ఆదివారం తరలించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఈవీఎం యంత్రాలు, పరికరాలను కేటాయించిన అధికారులకు అప్పగించారు. ఎస్కార్టు వాహనాల ద్వారా నిర్దేశిత మార్గాలకు ఉద్యోగులను తరలించారు. కలెక్టర్ ప్రవీణ్ కుమార్ స్కిట్ కళాశాలలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈవీఎం యంత్రాలు, పరికరాలు పనితీరుపై ఆరా తీశారు. అలాగే పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి శంకర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

రేణిగుంట: మండలంలో 62వేల పైచిలుకు ఓటర్లు ఉండగా 66 పోలింగ్ బూత్‌లను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. పోలింగ్ సమయంలో కేంద్ర బలగాలతో ప్రత్యేక భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద మౌలిక వసతులు, షామియానాలను ఏర్పాటు చేశారు.

వరదయ్యపాళెం: మండలంలో 46 పోలింగ్ బూత్‌లతో పోలింగ్ జరగనున్నట్లు అధికారులు తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఏర్పేడు: ఏర్పేడు మండలంలో సోమవారం ఎన్నికల జరగనున్న పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఆదివారం సాయంత్రం సమస్యాత్మకంగా ఉన్న వికృతమాల, మర్రిమంద, పాపానాయుడుపేట పోలింగ్ కేంద్రాలను పోలీసులు పరిశీలించారు.

కేవీబీపురం: మండలం మొత్తం 33,680 మంది ఓటర్లుండగా 44 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

నేడు నిరంతర విద్యుత్ సరఫరా

బుచ్చినాయుడుకండ్రిగ, మే 12: మండలంలో సోమవారం పోలింగ్ జరిగే ప్రాంతాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఎస్పీడీసీఎల్ తిరుపతి రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాసురెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే ఈఈ 9440811784, ఏఈ 9440811795 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎన్నికల బందోబస్తుకు తమిళనాడు పోలీసులు

సత్యవేడు, మే 12: రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో బందోబస్తుకు తమిళనాడు నుంచి కూడా పోలీసు బలగాలు రప్పించడం విశేషం. సత్యవేడు నియోజకవర్గంలో తమిళనాడుకు చెందిన సుమారు 80 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఇందులో ఎస్‌ఐలు ఎనిమిది మంది, హెడ్ కానిస్టేబుళ్లు పదిమంది, కానిస్టేబుళ్లు 26, హోంగార్డులు 34 మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.







సత్యవేడులో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ - శ్రీకాళహస్తిలో ఎన్నికల సామగ్రి తీసుకెళ్తున్న ఉద్యోగులు - వరదయ్యపాళెం మండలం చిన్నపాండూరులోని పోలింగ్‌బూత్‌లో ఏర్పాట్లు

టీడీపీ నాయకుడిపై దాడి



గురవారెడ్డి

శ్రీకాళహస్తి, మే 12: టీడీపీ నాయకుడిపై వైసీపీ వర్గీయులు దాడి చేసిన ఘటన శ్రీకాళహస్తి మండలంలోని ఎంపేడులో ఆదివారం చోటు చేసుకుంది. ఏంపేడు గ్రామానికి చెందిన గురవారెడ్డి టీడీపీలో చురుకైన నాయకుడిగా వ్యవహరిస్తుంటారు. ఆదివారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. గ్రామ సమీపంలోని ఎస్టీ కాలనీ వద్ద అదే కాలనీకి చెందిన కొందరు వైసీపీ వర్గీయులు అడ్డుకొని దాడి చేశారు. గురవారెడ్డి స్వల్పంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. కాగా ఎంపేడు పోలింగ్ బూత్ అత్యంత సమస్యాత్మక జాబితాలో ఉంది. అలాంటి చోట ఎన్నికల ముందురోజు దాడి జరగడం గమనార్హం.

అభివృద్ధే నా ధ్యేయం: ఆదిమూలం



పిచ్చాటూరు, మే 12: సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం అన్నారు. ఆదివారం మాజీ ఎంపీపీ మధుబాల స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 72 ఏళ్ల వయసున్న తనకు ఇవే చివరి ఎన్నికలని, నియోజకవర్గంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి మరొక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. వైసీపీ పెద్దలు ఎక్కడి నుంచో అభ్యర్థిని తీసుకువచ్చి ఇక్కడ పోటీ చేయిస్తున్నారని ఎద్దేవా చేశారు. పెత్తందారి వ్యవస్థపై పోరాటం చేయకుంటే సత్యవేడు నియోజకవర్గ ప్రజలు బానిసలుగా మారిపోవాల్సి వస్తుందన్నారు. మోసాలు, కుట్రలకు బలి కావద్దని, ప్రజాస్వామ్యం గెలవాలంటే ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

తండ్రి మందలించాడని యువ ఇంజనీర్ ఆత్మహత్య



లోకేష్ మృతదేహం

ఏర్పేడు, మే 12: తండ్రి మందలించాడని యువ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏర్పేడు మండలం కొత్తవీరాపురంలో ఆదివారం సాయంత్రం జరిగింది. గ్రామానికి చెందిన గాండ్ల మురుగన్, గంగాదేవి దంపతుల కుమారుడు లోకేష్(24) బీటెక్ చదివాడు. కొత్తవీరాపురంలో దుకాణం నిర్వహిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం ఓ వాహనదారుడికి బాటిల్‌లో పెట్రోల్ పోస్తుండగా కొంత కింద పడిపోయింది. దీంతో తండ్రి మందలించాడు. మనస్థాపం చెందిన లోకేష్ ఇంట్లో బెడ్‌రూమ్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సీఐ శ్రీరామ శ్రీనివాసులు కొత్తవీరాపురం గ్రామానికి చేరుకుని లోకేష్ మృతదేహన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు

పుత్తూరు అర్బన్, మే 12: ఓట్ల పండుగకు సర్వం సిద్ధమైంది. నగరి నియోజకవర్గ పరిధిలోని 231 కేంద్రాల్లో పోలింగ్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం నగరిలో పోలింగ్ అధికారులకు ఎన్నికల సామగ్రిని అందించి వారిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మొత్తం 1,073 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఇందులో పీవోలుగా 149, ఏపీవోలుగా 169, ఓపీవోలుగా 673 మంది అధికారులు పోలింగ్ అధికారులుగా వ్యవహరించనున్నారు. వీరికి తోడుగా మైక్రో అబ్జర్వర్లుగా 62 మంది, సెక్టోరియల్ ఆఫీసర్లుగా 31మంది పోలింగ్‌ను పర్యవేక్షించనున్నారు. మొత్తం 2,02,574 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనుండగా అందులో మహిళలు అత్యధికంగా 1,04,029 మంది, పురుషులు 98,537 మంది, ట్రాన్స్‌జెండర్లు 8 మంది ఉన్నారు. 2019 ఎన్నికల్లో నగరి నియోజకవర్గంలో 87.09 శాతం పోలింగ్ నమోదై రికార్డు సృష్టించింది. ఈ దఫా పోలింగ్ శాతం 90కి పైగా దాటనుందని అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. దీనికి బలం చేకూర్చేలా వృత్తి రీత్యా సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు సొంత ప్రాంతాలకు వస్తున్నారు. వడమాలపేట మండల పరిధిలోని ఎస్‌బీఆర్ పురం గ్రామంలో అయితే విదేశాల నుంచి కూడా ఓటర్లు వచ్చారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన ఓటర్లు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబై, విశాఖపట్టణం తదితర ప్రాంతాల నుంచి వస్తుండడం ఓటర్లలో వెల్లివిరిస్తున్న చైతన్యానికి అద్దం పడుతోంది. ప్రధానంగా యువత ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతుండడం అధికార వైసీపీలో గుబులు రేపుతోంది. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో రికార్డు ఓటింగ్ నమోదైంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 99.56 శాతం పోలింగ్ నమోదు కావడం టీడీపీ వర్గాలను ఉబ్బితబ్బిబ్బు చేస్తోంది. నగరి పట్టణ పరిధిలోని కాకవేడులో వైసీపీ అభ్యర్థి రోజా ఓటు హక్కును వినియోగించుకోనుండగా, అదే మండల పరిధిలోని అయనంబాకంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, నింద్ర మండలం కొప్పేడులో రాష్ట్ర మాజీ మంత్రి రెడ్డివారి చెంగారెడ్డి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

వడమాలపేటలో 24,998 ఓటర్లు

వడమాలపేట, మే 12: మండలంలోని 31 పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో 24,998 మంది ఓటర్లు ఉన్నట్లు తహసీల్దారు రాజసింహ తెలిపారు. ఇందులో 11,999 మంది పురుషులు, 12,994 మహిళ ఓటర్లు ఉన్నారు. మండలంలోని సమస్యాత్మకంగా గుర్తించిన పత్తిపుత్తూరు, తిరుమణ్యం, వడమాలపేట, పాదిరేడు, అప్పలాయగుంట, సీతారామపురం పోలింగ్ స్టేషన్ లలో అదనపు భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మండలంలో పురుషుల కన్నా మహిళా ఓటర్లు 995 మంది అధిక్యంగా ఉన్నారు. పోలింగ్ స్టేషన్లలో క్యూలైన్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వడమాలపేట, మే 12: మండల పరిధిలోని వెంగలరాజు కండ్రిగ వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తట్నేరి గొల్లపల్లికి చెందిన వరప్రసాద్(31) మృతి చెందాడు. తట్నేరి గొల్లపల్లి దళితవాడకు చెందిన వరప్రసాద్ బొలెరో వాహనంలో రేణిగుంటకు వెళ్తూ వెంగలరాజుకండ్రిగ వద్ద అదుపుతప్పి ముందు వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొన్నారు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్‌ఐ ధర్మారెడ్డి తెలిపారు.

మీడియాపై బెదిరింపులు తగవు



మీడియాతో మాట్లాడుతున్న పోతుగుంట విజయ్‌బాబు

పుత్తూరు టౌన్, మే 12: ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ ఎడిటర్ ఉమామహేశ్వరరావు, విలేకరి నరేంద్రపై తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అవినీతి ఆరోపణలు చేయడంతో పాటు, బెదిరించడం తగదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు అన్నారు. అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ, నిజాలు నిర్భయంగా బయటపెట్టే విలేకరులపై అవినీతి ఆరోపణలు చేయటం దివాళ కోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమకు అనుకూలంగా కథనాలు రాయలేదని అక్కసుతో కరుణాకర్ రెడ్డి అవినీతి ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. పాత్రికేయులు, ఎడిటర్లు ఎవరికీ అనుకూలంగా ఉండరని, ఎమ్మెల్యేగా ఉన్న భూమనకు ఈ విషయం తెలియదా అని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి రవినాయుడు, పరమేశ్వర మంగళం ఎంపీటీసీ శ్రీజ బాలాజీ, సూపర్‌బజార్ చైర్మన్ చంద్రయాదవ్, దాసరి విజయ్ చౌదరి, టీ.మణికంఠ, ప్రవీణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గోపాలన్న పాలన గుర్తు తెచ్చుకోండి: సుధీర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, మే 12: శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలంతా దివంగత నేత, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలనను ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గడచిన ఐదేళ్లు ప్రజలకు ఒక పీడకలుగా మిగిలిందన్నారు. రాష్ట్రంలో పెద్ద సైకోగా సీఎం జగన్, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చిన్న సైకోగా ఎమ్మెల్యే మధు అంతులేని అరాచకాలు సాగించాలని ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజల జీవితాలతో వైసీపీ చెలగాటమాడిందన్నారు. వైసీపీ దౌర్జన్యకాండతో ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని చెప్పారు. చాలామంది ఎలా హత్య చేయబడ్డారో కూడా కనీసం వెలుగులోకి రాలేదని ఆరోపించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బొజ్జల గోపాల కృష్ణారెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని వివరించారు. అది ఒక స్వర్ణ యుగమని ప్రజలు ఇప్పటికీ చెప్పుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. అటువంటి ప్రశాంత వాతావరణం శ్రీకాళహస్తిలో కొనసాగాలంటే ప్రజలంతా తిరిగి గోపాలన్న పాలన తెచ్చుకోవాలని, ఆయన అభివృద్ధి ఆశయాలు కొనసాగాలంటే... తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని సుధీర్ రెడ్డి కోరారు.